


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


## 'అమరావతి' చరిత్రలో నిలిచిపోతుంది




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 89 | సోమవారం 30 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## పల్లెకు వెలుగులేవీ?



2లో

**ఆర్టీసీ బస్సులు రాక ప్రైవేట్‌లో ప్రయాణం**

**బస్సులు ఏర్పాటుచేయాలని పల్లెవాసుల విజ్ఞప్తి**

పల్లెల ప్రగతికి ప్రధాన వనరుగా నిలిచే రవాణా సౌకర్యం ప్రభుత్వం నుంచి కొరవడుతోంది. విద్య, వైద్యం, తాగునీటి వసతిలు కల్పిస్తున్నా రవాణా సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం మిన్నకుంటోంది. దీంతో పల్లె ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆర్టీసీ బస్సులు రాక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.



## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రేణులు పండుగలా జరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ భారీ జెండాను ఆవిష్కరించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, పార్టీ వ్యవస్థాపక



# రాష్ట్రమంతటా పసుపు పండుగా

## తమిళనాడు ఎన్నికలు




తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, యువతనే లక్ష్యంగా చేసుకుని కీలకమైన అడుగులు వేస్తున్నారు. ఆదివారం నుంగంబాక్కంలో జరిగిన ఓ కార్యక్రమంలో, రాష్ట్ర యువత భవిష్యత్తును మార్చేందుకు ఉద్దేశించిన 10 పాయింట్ల సమగ్ర యూత్ అజెండాను ఆయన ఆవిష్కరించారు. తాము అధికారంలోకి వస్తే ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, 2లో

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ



2లో

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు.రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు.



## టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం..



2లో

## కార్యకర్తలకు చంద్రబాబు శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ సందేశాన్ని పంచుకున్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి కార్యకర్త ఇంటి పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.'తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ఇది కార్యకర్తల పార్టీ.

# ఇరాన్‌తో యుద్ధం..

2లో

## 3,500 మంది మెరైన్లను దించిన అమెరికా

ఇరాన్‌తో యుద్ధ వాతావరణం తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా కీలక చర్యలు చేపట్టింది. పశ్చిమాసియాలో తన సైనిక శక్తిని గణనీయంగా పెంచుతూ 3,500 మంది మెరైన్లు, నావికులతో కూడిన ఓ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను మోహరించింది. ఈ బలగాలు మార్చి 27న మధ్యప్రాచ్యానికి చేరుకున్నాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంటకామ్) శనివారం ఒక ప్రకటనలో ధ్రువీకరించింది.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

**గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన**



2లో

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు.

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు..

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి



2లో

దళిత స్పీకర్ సభను నడపలేరని
చెప్పేందుకే బీఆర్ఎస్ సభ్యుల నిరసన
కేసీఆర్ అసెంబ్లీకి రానిది దళితుడు స్పీకర్‌గా ఉన్నందుకే..
పొంగులేటి రాజీనామా చేయడం కాదు..
సభకు రాని కేసీఆర్‌తో చేయించండి
వారి మంత్రివర్గంలో నలుగురూ రావులే
మా ప్రభుత్వంలో దళితులు, గిరిజనులు
దళితుడు ప్రతిపక్ష నేతగా ఉంటే బీఆర్ఎస్
నేతలు ఓర్వలేకపోయారు
హరీశ్ తమ్ముడు, బావమరిది బాలానగర్
భూదందాపై హౌస్ కమిటీ వేద్దామా?
ఎథిక్స్ కమిటీని నియమించి కౌశిక్‌రెడ్డి
తీరుపై నిర్ణయం తీసుకోవాలి: సీఎం రేవంత్

2లో

# దళితులంటే చిన్నచూపు



## అంతా... గోల్‌'మ్యా'ల్



2లో

కొంతమంది 'ఈజీమనీ' కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. కష్టపడకుండా, ఎలాంటి శ్రమ కలుగకుండా త్వరగా డబ్బులు సంపాదించాలని ఆశపడినవారు కొందరు.... దళారుల మాటలు విని ఆర్థిక సమస్యలు

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, శనివారం నగర పర్యటనలో భాగంగా మేనకా గాంధీ ఒక యానిమల్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం బేగంబజార్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ యానిమల్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తికానుండటంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

# గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు..

తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

# ఇరాన్‌తో యుద్ధం..

యూఎస్ఎస్ ట్రిపోలీ యుద్ధనౌకపై ఈ బలగాలు సెంటకామ్ బాధ్యతలు నిర్వర్తించే ప్రాంతానికి వచ్చాయని తెలిపింది. ఈ బృందంలో దాదాపు 3,500 మంది సైనికులతో పాటు, రవాణా, ఫైటర్ విమానాలు, దాడులకు అవసరమైన ఇతర యుద్ధ సామాగ్రి కూడా ఉన్నాయి. సముద్రం నుంచి, నేలపై నుంచి ఏకకాలంలో దాడులు చేయగల సామర్థ్యం ఈ బలగాలకు ఉంది. వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తీరప్రాంత లక్ష్యాలపై దాడులు చేయడం వంటి వేగవంతమైన ఆపరేషన్ల కోసం ఈ తరహా యూనిట్లను ఉపయోగిస్తారు. ఇదిలా ఉండగా, మధ్యప్రాచ్యానికి మరో 10,000 మంది సైనికులను పంపే ప్రతిపాదనను పెంటగాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. దౌత్య మార్గాలతో పాటు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరిన్ని సైనిక ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉంచడమే దీని లక్ష్యమని తెలుస్తోంది. ఈ బలగాలను ఇరాన్‌కు సమీపంలో, ముఖ్యంగా ఆ దేశానికి కీలకమైన చమురు ఎగుమతి కేంద్రమైన ఖర్గ్ ద్వీపంపై దాడికి వీలుగా ఉండే ప్రాంతాల్లో మోహరించే అవకాశం ఉందని రక్షణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# అంతా.. గోల్‘మ్యూల్’

తీరుతాయని మరికొందరు.... నేరమని తెలిసి కూడా బ్యాంక్ ఉద్యోగులు, చదువుకున్నవారు మరికొందరు.... ఇలా సైబర్ ముఠాల వలలో చిక్కుకుంటున్నారు. అంతర్జాతీయ సైబర్ ముఠాలు చేస్తున్న ఆర్థికపరమైన నేరాలకు ఇటువంటి అమాయకులను వాడుకుని కోట్లు కొల్లగొడుతున్నారు. ఈ సైబర్ నేరగాళ్లు విదేశాల్లో ఉంటూ ఫేక్ లింక్స్, సందేశాలు ఇన్‌స్టాగ్రాం ద్వారా పంపిస్తూ, ఫోన్ కాల్, వీడియో కాల్స్ చేస్తూ యువకులకు ఎర వేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కిన వారికి డబ్బులు, కమిషన్లు ఇచ్చి మ్యూల్ అకౌంట్లు తెరిపించి బ్యాంక్ ఖాతా పుస్తకంతోపాటు, అనుసంధానమైన సిమ్‌కార్డు, డెబిట్ కార్డు, ఇతర వివరాలు సైబర్ నేరగాళ్లు తీసుకుంటున్నారు. అకౌంట్ వివరాలు ఇచ్చిన వారికి మొదట 30 వేల రూపాయలు ముట్టజెబుతారు. ఆ తరువాత ఆ ఖాతాలో జరిగిన ప్రతిలావాదేవికి 2 నుంచి 4 శాతం కమీషన్ ఇస్తుంటారు. ఈజీమనీ ఉచ్చులో పడిన కొందరు యువకులు, బ్యాంక్ ఉద్యోగులు, విద్యావంతులు ఇరుక్కుని కటకటాల పాలవుతున్నారు. సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తును వేగవంతచేసి నిందితులను అరెస్టు చేస్తున్నప్పటికీ డబ్బుల రికవరీ శాతం ఆశాజనకంగా ఉండటంలేదు. దీనికి ప్రధానకారణం మ్యూల్ అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయడమే. సైబర్ నేరగాళ్లు ఒక ఫేక్ సందేశాన్ని పంపిస్తారు. ఆ సందేశానికి స్పందించి ఫోన్ చేయగానే తక్కువ సమయంలో రెట్టింపు డబ్బులు వస్తాయని, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ లేదా తక్కువధరకు విలువైన వస్తువులు వంటి రకరకాల ఆకర్షణీయమైన ప్రకటనల గురించి చెబుతారు. ఆ తరువాత మాటల్లోపెట్టి మొదట సైబర్ నేరగాళ్లే వెయ్యి రూపాయలు పంపించి ఆ తరువాత ఓటీపీ చెప్పమంటారు. ఓటీపీ చెప్పగానే ఆ ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు మ్యూల్ అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఆ డబ్బులను నేరగాళ్లు మ్యూల్ అకౌంట్ నుంచి ఇతర అకౌంట్‌లోకి లేదా ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోలుకు ఉపయోగిస్తారు. బాధితులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసిన సమయంలో బాధితుడి డబ్బులు మ్యూల్ అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ జరిగినట్లు గుర్తించి ఆ మేరకు మ్యూల్ అకౌంట్ ఎవరి పేరిట ఉందో ఆ వ్యక్తిపై కేసును నమోదు చేస్తారు. కాని ఆ అకౌంట్‌లో డబ్బులు ఉండడంలేదు. ఆ డబ్బులు వెంటనే 5 స్టెప్‌లలో వివిధ బ్యాంక్ ఖాతాల ద్వారా విదేశాలకు చేరుతున్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు.

**మ్యూల్ అకౌంట్ అంటే....** సైబర్ నేరగాళ్లు స్థానికంగా నియమించుకున్న దళారులు, ఏజెంట్లు గ్రామీణ ప్రాంతాల్లోని పేదవర్గాలకు చెందిన అమాయక యువకులను చేరదీసి వారికి డబ్బుల ఆశజూపి వారిచేత బ్యాంక్ ఖాతా తెరిపిస్తారు. ఆ ఖాతాకు సంబంధించిన పాస్‌బుక్, ఏటీఎం కార్డు, సిమ్‌కార్డు, పిన్‌నెంబర్‌తో సహా మొత్తం కిట్‌ను సైబర్ నేరగాళ్లే తీసుకుంటారు. ఆ ఖాతాల ద్వారా అక్రమాలకు పాల్పడతారు.

**ఆపరేషన్ క్రాక్‌డౌన్** కరీంనగర్‌లో పోలీసులు సైబర్ క్రైం కేసులను ఛేదించి, నిందితులను అరెస్టు చేసేందుకు ‘ఆపరేషన్ క్రాక్‌డౌన్’ను చేపట్టారు. ఇందులో భాగంగా ఈ నెల 15న వన్‌టౌన్, టూటౌన్ పోలీసులు 10 కేసుల్లో 12 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 27న త్రీటౌన్ పోలీసులు 8 కేసుల్లో మరో 13 మందిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఆర్‌బీఎల్ మేనేజర్, క్యాషియర్లు కూడా ఉన్నారు.

**కరంట్ అకౌంట్‌తో పెద్దమొత్తంలో.....** ఇదివరకు సైబర్ నేరగాళ్లు మ్యూల్ అకౌంట్లను సేవింగ్స్ విభాగంలో మాత్రమే తెరిపించేవారు. సేవింగ్స్ అకౌంట్‌లో 10 లక్షల లావాదేవీలు జరిగితే వెంటనే ఆదాయ పన్ను శాఖకు సమాచారం వెళుతుంది. దీనిద్వారా ఆయా ఖాతాదారుకు నోటీసులు పంపుతారు. ఆ ఖాతా లావాదేవీలపై నిఘా ఉంటుంది. దీంతో మ్యూల్ అకౌంట్‌లను కరెంట్ అకౌంట్లుగా తెరిపించి కోట్ల లావాదేవీలు జరుపుతున్నారు. సాధారణంగా వ్యాపార సంస్థలు, ఇతర సంస్థల నిర్వాహకులు ఆయా సంస్థల పేరిట కరెంట్ అకౌంట్లు నిర్వహిస్తారు. ఈ ఖాతాలకు ఆదాయపన్ను చెల్లింపుదారులే అర్హులు. కరెంట్ అకౌంట్ ఖాతా ఇచ్చేందుకు సదరు వ్యక్తి నిర్వహిస్తున్న వ్యాపార సంస్థ రిజిస్ట్రేషన్ నంబరు, ఐటీ రిటర్న్, ఆధార్‌కార్డుతో సహా పలు డాక్యుమెంట్లు అవసరముంటాయి. ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో 24 మంది కరెంట్ అకౌంట్ పేరిట మ్యూల్ అకౌంట్‌లు తెరిచారు. వీరెవరికి వ్యాపార సంస్థలు, ఐటీ రిటర్న్, రిజిస్ట్రేషన్ నంబర్లు లేవు. బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కై డబ్బులు తీసుకుని కరెంట్ అకౌంట్లు ఇచ్చారని పోలీసులుతెలిపారు. సైబర్ నేరగాళ్ళతో ఈ ఇద్దరు బ్యాంక్ అధికారుల వాట్సప్ చాటింగ్, కాల్ రికార్డులు లభించినట్లు తెలిసింది.

**కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలు** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు సంవత్సరాల్లో 786 సైబర్ కేసులు నమోదయ్యాయి. ఇందులో యూపీఐ ఫ్రాడ్ 462, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ ఫ్రాడ్ 188, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, సిమ్ స్వాప్‌కు సంబందించి 64, ఈ-వాలెట్ 25, డీమాట్ 28, ఫ్రాడ్ కాల్ 15, ఈ మెయిల్‌కు సంబంధించి 3, ఇతరాలు కేసు ఒకటి నమోదైంది. - 2023 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా సైబర్ మోసాలపై 302 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి 32 మంది నిందితులను అరెస్టు చేశారు.

- 2024 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 208 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.
- 2025 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 280 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

2025 వరకు 352 సైబర్ కేసుల్లో 1,10,09,444 రూపాయలు రిఫండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

**పరిచయం లేని వారికి బ్యాంక్ ఖాతాల వివరాలు ఇవ్వొద్దు**

**- సీపీ గౌస్ ఆలం** పరిచయంలేని వారికి బ్యాంక్ ఖాతాలు ఇవ్వడం, ఇతరుల కోసం ఖాతాలు తెరవడం, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులు ఇతరులకు అప్పగించటం చట్టరీత్యా నేరమని సీపీ గౌస్ ఆలం హెచ్చరించారు. ఇటువంటి తప్పుడు పనులకుపాల్పడితే సైబర్ నేరాలలో భాగస్వాములుగా కేసులు నమోదు అవుతాయయన్నారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాలను అద్దెకు ఇవ్వడం, వివరాలు చెప్పడం నేరమని, అలా చేసిన వారిని సైబర్ నేరగాళ్లకు సహకరించిన నేరస్థులుగానే పరిగణిస్తామని సీపీ తెలిపారు. నెలవారీ కమీషన్లు ఇస్తామంటూ, మీ ఖాతాను వినియోగించుకుంటామని చెప్పే వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బ్యాంకు అధికారుల సమన్వయంతో మ్యూల్ ఖాతాదారుల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, విచారణ వేగవంతం చేసి మిగిలిన నేరస్థులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

# పల్లెకు వెలుగులేవీ?

ఉమ్మడి రహదారులు బాగానే ఉన్నా బస్సులు వెళ్లడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 100కు పైగా గ్రామాలకు ఆర్టీసీ సౌకర్యం లేదు. తండాల సంగతి సరేసరి. నష్టాల సాకు చూపి ఆర్టీసీ అధికారులు బస్సులు నడపటం లేదు. దీంతో ప్రైవేట్ వాహనాల జోరు రోజురోజుకూ పెరుగుతోంది.నల్లగొండ జిల్లా పరిధిలో నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ, నార్కట్‌పల్లి, యాదగిరిగుట్ట, దేవరకొండ డిపోలు ఉన్నాయి. వీటిలోని 730 బస్సులు నిత్యం ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు చేరవేస్తుంటాయి. అందులో 330 సంస్థకు చెందినవి కాగా, 220 బస్సులు అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయి. మరో 170 ఎలక్ట్రికల్ బస్సులు ఉన్నాయి. ఆయా బస్సులు రోజు లక్షల సంఖ్య కిలోమీటర్లు ప్రయాణిస్తూ ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి.

**పల్లెలకు బస్సులేవీ?** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 100కు పైగా గ్రా మాలకు బస్సులు వెళ్లడం లేదు. మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలకు ఆర్టీసీ అధికారులు బస్సులు నడపడం నిలిపివేశారు. ఎన్నో గ్రామా లు ఆర్టీసీ బస్సుల సౌకర్యానికి నోచుకోక ఏళ్లు గడుస్తోంది. గతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నప్పటికి బస్సులు నడిపిన అధికారులు ప్రస్తుతం రోడ్ల పరిస్థితుల్లో అనేక మార్పులు వచ్చినా బస్సులు నడపడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు మండల కేంద్రాలకు కూడా బస్సు సౌకర్యం లేదు. అందులో గోరెంట్ల, ఆత్మకూర్(ఎస్), కాసర్లపాడు, ఫణిగిరి, ఉర్లుగొండ, అన్నారిగూడెం, కరక్కాయలగూడెం, తాళ్లసింగారం, పాతర్లపాడు, సోమ్లాతండా, ముక్కుడుదేవులపల్లి, రామన్నగూడెం, కందగట్లతో పాటు 100కు పైగా గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. ఇటీవల సూర్యాపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

**ఊరికో 15 వరకు ఆటోలు** ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ గ్రామం, తండా నుంచి రోజూ వివిధ పనుల నిమిత్తం అనేకమంది సమీప పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి తరుణంలో రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరితో పాటు విద్యనభ్యసించేందుకు విద్యార్థులు పట్టణాలకు వచ్చి వెళ్తుంటారు. వారు కూడా రోజు విద్యాసంస్థలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక అసౌకర్యానికి గురవుతున్నారు. కొన్ని గ్రామాల ప్రజలు పలు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పల్లెలకు ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ఆయా గ్రామాల్లో ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆటోల వినియోగం పెరిగింది. ఒక్కో గ్రామంలో 5 నుంచి 15 ఆటోల వరకు ఉంటున్నాయి. ఇంటి వద్దకే ఆటో వస్తుండటంతో ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్నారు.

**మహాలక్ష్మి పథకంలో కొంత ఊరట** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. దీంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణం విపరీతంగా పెరిగింది. గతంలో సీట్లు ఖాళీగా ఉండే బస్సులు ఇప్పుడు ఎక్కువమంది మహిళలతో నిండిపోతున్నాయి. మహిళల ప్రయాణ చార్జీలను ప్రభుత్వమే ఆర్టీసీ సంస్థకు చెల్లిస్తోంది. దీంతో కొంతమేర ఆర్టీసీ నష్టాల నుంచి బయటపడుతోంది. అయితే గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రైవేట్ వాహనాల్లో డబ్బులు చెల్లించి వెళ్లాల్సి వస్తోంది.

**రోడ్లు బాగాలేక కొన్ని సర్వీసులు నిలిపివేశాం: జాన్‌రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం, నల్లగొండ** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలకు రోడ్లు సరిగా లేవు. దీంతో ఆయా గ్రామాలకు బస్సు సర్వీసులు నిలిపివేశాం. మరికొన్ని గ్రామాల నుంచి ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉంది. వారు ఎక్కువగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో నష్టాలు వస్తున్నాయి. అందుకోసం అలాంటి గ్రామాలకు బస్సు సౌకర్యం నిలిపాం. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారు. ప్రజలు కోరితే పరిశీలించి బస్సు సౌకర్యం కల్పిస్తాం. ఇటీవల పలు గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటుచేశాం.

# తమిళనాడు ఎన్నికలు:

ఇవి కేవలం వాగ్దానాలు కావని, ఒక ‘గ్యారెంటీ’ అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక హామీ కాదు, ఇది టీవీకే గ్యారెంటీ... మీ సోదరుడు విజయ్ గ్యారెంటీ" అని యువతతో నేరుగా సామాజిక ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై స్పందిస్తూ, విద్య, ఉపాధి, పాలన సంస్కరణలే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**విజయ్ ప్రకటించిన ముఖ్య హామీలు ఇవే:** ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం ‘తమిళనాడు రిక్రూట్‌మెంట్ అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్’ తీసుకొస్తామని విజయ్ తెలిపారు. దీని ద్వారా ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీకి ఒక స్థిరమైన క్యాలెండర్ విడుదల చేసి, ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, 25 ఏళ్లు పైబడిన పట్టభద్రులకు నెలకు రూ. 4,000, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసినవారికి రూ. 2,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ‘ఎడ్యుకేషన్ గ్యారెంటీ స్కీమ్’ కింద రూ. 20 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందిస్తామన్నారు. అలాగే, ఏటా ఐదు లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి, గ్రాడ్యుయేట్లకు రూ. 10,000, డిప్లొమా హోల్డర్లకు రూ. 8,000 స్టైఫండ్ ఇస్తామని చెప్పారు. యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు రూ. 25 లక్షల వరకు 70బీ౧3౧ రహిత రుణాలు అందిస్తామన్నారు. అలాగే, కనీసం 75% స్థానికులకు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను ప్రోత్సహించడానికి "తమిళ్ ఎంప్లాయ్‌మెంట్ క్రెడిట్ సిస్టమ్" ప్రవేశపెడతామని తెలిపారు. "మత్తుపదార్థాల రహిత తమిళనాడు"ను నిర్మించడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని విజయ్ స్పష్టం చేశారు. ఇందుకోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ-డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక సంస్థల్లో ‘చీఫ్ మినిస్టర్స్ పీపుల్ సర్వీస్ అసోసియేట్స్’గా యువతను నియమించి, వారికి నెలకు రూ. 18,000 గౌరవ వేతనం ఇస్తామన్నారు. విధాన రూపకల్పనలో యువత భాగస్వామ్యం కోసం ‘యూత్ అడ్వైజరీ కౌన్సిల్’ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వీటితో పాటు, 1.5 లక్షల మంది యువతకు ‘క్రియేటర్-ప్రెన్యూర్’ కార్యక్రమం కింద మూలధనం, రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు వంటివి తన అజెండాలో ఉన్నాయని విజయ్ వివరించారు. ఈ ప్రకటనలన్నీ తమిళనాడు యువత భవిష్యత్తును సురక్షితం చేయడానికేనని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ యువత కేంద్రంగానే రాజకీయాలు చేస్తుందని విజయ్ స్పష్టం చేశారు.

# టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం..

ఈ పండుగ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నాను,’ అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు. యుగపురుషుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, తరతరాల తెలుగు వారి ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచిందన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ అందించాలనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని తమ పార్టీ సదా పాటిస్తోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తను ఆయన అభినందించారు.

# రాష్ట్రమంతటా పసుపు పండుగ..

అధ్యక్షుడు, దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలను చంద్రబాబు పేరుపేరునా పలకరించి, వారిలో ఉత్సాహం నింపారు.పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వేదికపై ఉన్న ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి, వారితో కలిసి ఆశీనులవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం పార్టీ కార్యాలయంలోనే కాకుండా, రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలోనూ టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. పార్టీ జెండాలు ఎగురవేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకుంటున్నారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, నేడు 44 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఏపీ పసుపుమయంగా మారింది.

# దళితులంటే చిన్నచూపు

ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు దళితులంటే చిన్నచూపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్‌గా దళితుడు ఉన్నందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని ఆరోపించారు. దళిత స్పీకర్ పైన కూర్చుంటే.. దొరబిడ్డనైన తాను కింద కూర్చోవడం ఏమిటని, ఎదుట నిలబడి మాట్లాడేందుకు మైక్ ఇవ్వమని అడగాలా? అని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారు. దళిత స్పీకర్ సభను సమర్థంగా నడపలేరని చెప్పేందుకు రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారని ధ్వజమెత్తారు. కేటీఆర్, హరీశ్ కలిసి అసెంబ్లీ సజావుగా నడవకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆదివారం శాసనసభలో సీఎం మాట్లాడారు. తెలంగాణ సాధిస్తే.. దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తానని కేసీఆర్ చెప్పారని, దీంతో జి.వివేక్, కడియం శ్రీహరి, విజయ రామారావు, ఎవరో ఒకరు సీఎం అవుతారని భావించామని అన్నారు. వికారాబాద్‌కు చెందిన చంద్రశేఖర్‌ను సీఎంను చేస్తానని నమ్మించారని చెప్పారు. కానీ, రాష్ట్రం ఏర్పడ్డాక.. దళితులకు పరిపాలన చేతకాదని, తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలంటే దొర మాత్రమే ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ అన్నారని తెలిపారు. దళితుడు సీఎం కావడానికి వీల్లేదంటూ అత్యంత అవమానకరంగా నట్టేట ముంచారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనూ దళిత వర్గాలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని విమర్శించారు. దళిత వర్గానికి చెందిన భట్టివిక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా ఉంటే కేసీఆర్ ఓర్వలేకపోయారని సీఎం రేవంత్ అన్నారు. వివక్ష ప్రదర్శించి కాంగ్రెస్‌కు చెందిన 15 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని తెలిపారు. తద్వారా భట్టిని ప్రతిపక్ష నేతగా తొలగించి పైశాచికానందం పొందారని మండిపడ్డారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, సభలోకి రానివ్వకపోయినా ఎదుర్కొని.. భట్టివిక్రమార్క పాదయాత్ర చేపట్టి ప్రజా జీవితంలో రాణించారని చెప్పారు. అందువల్లే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు ఆర్థికమంత్రి హోదా కూడా దక్కిందని అన్నారు. దళితులను చిన్నచూపు చూసే కేసీఆర్‌కు కనువిప్పు కలగాలనే ప్రసాద్‌కుమార్‌ను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టామని తెలిపారు. గత బీఆర్ఎస్ మంత్రి వర్గంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, దయాకర్‌రావు నలుగురూ రావులే ఉంటే.. తమ ప్రజా ప్రభుత్వంలో మంత్రులుగా భట్టివిక్రమార్క, దామోదర రాజనరసింహ, జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క ఉన్నారని రేవంత్ అన్నారు. "ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెడితే.. నాటి ఆర్థిక మంత్రి అవమానించేలా మాట్లాడటం, నీకు చేతకాదు.. అవగాహన లేదు.. నువ్వు నడపలేవు అనడం ఏంటి? దొరలు మాత్రమే బడ్జెట్ పెట్టగలరని భట్టిని టార్గెట్ చేసి మాట్లాడటం తెలంగాణ సమాజానికి మంచిదా?" అని రేవంత్ ధ్వజమెత్తారు. 140 ఏళ్ల కింద ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చుకుందని, అద్భుత రాజ్యాంగాన్ని దళిత వర్గానికి చెందిన అంబేద్కర్ ద్వారా తీసుకొచ్చారని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్‌లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. ఇప్పుడు దళిత వర్గానికి చెందిన మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమించుకుందని చెప్పారు.

**కేసీఆర్‌తో రాజీనామా చేయించండి..** అక్రమ మైనింగ్‌లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబం ఉన్నా, రేవంత్‌రెడ్డి కుటుంబం ఉన్నా.. ఆధారాలను సీబీసీఐడీకి ఇవ్వాలని, వారు విచారణ జరిపి చర్యలు చేపడతారని సీఎం రేవంత్ అన్నారు. "మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలంటూ సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారు. మొదట మీకు సిగ్గుంటే.. సభకు రాని చంద్రశేఖర్‌రావుతో రాజీనామా చేయించాలి. కోటి 10 లక్షల జీతం తీసుకొని సభకు రాకుండా ఇంట్లో ఉన్నాయన రాజీనామా చెయ్యడట. జీతం వాపస్ ఇయ్యడట. కానీ, రోజూ 18 గంటలు పనిచేస్తూ నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను కట్టించి లక్షలాది మంది గిరిజన, దళిత, ఆదివాసీలకు ఇచ్చి శ్రీనివాసరెడ్డి రాజీనామా చెయ్యాలా? మీరు చెప్పింది వినకపోతే రాజీనామా చేయాలా? మీ తాతలు దిగొచ్చినా అది జరగదు. ప్రతిపక్ష రాజకీయ పార్టీగా ప్రభుత్వాన్ని ప్రశ్నించొచ్చు. కానీ, మేం చెప్పినట్లే ప్రభుత్వం నడవాలన్న అహంకారం మంచిది కాదు" అని సీఎం హెచ్చరించారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతిని కొనసాగించిన బీఆర్ఎస్ వారు.. సభలో ఆ అంశంపై ఉపన్యాసాలివ్వడం హాస్యాస్పదమని రేవంత్ అన్నారు. 2014లో టీడీపీ నుంచి గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత ఒకరుగా బీఆర్ఎసలోకి వెళ్లారని గుర్తు చేశారు. పక్క పార్టీ సింబల్‌తో గెలిచిన వారిని తీసుకొని మంత్రులను చేసి.. ఇప్పుడు వాళ్లే ఇక్కడకు వచ్చి పార్టీ ఫిరాయింపుల గురించి.. పెద్ద పెద్ద నినాదాలు ఇస్తుంటే సిగ్గనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

# మద్యం మత్తులో పైశాచికత్వం

## అత్త ను పొడిచి చంపిన అల్లుడు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 29:** మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి పైశాచికత్వంగా ప్రవర్తించి అత్తను కిరాతకంగా పొడిచి చంపిన ఓ కిరాతకుడి ఉదంతమిది. గ్రామస్తుల కథనం మేరకు సంఘటనకు సంబంధించి పూర్వాపురాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామానికి చెందిన కొప్పుల సునీల్ అనే వ్యక్తి భార్య ఆదిలక్ష్మి అలియాస్ ఎస్తేరుతో తరచూ గొడవ పడుతూ ఉండేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలో శనివారం రాత్రి 11 గంటల సమయంలో తప్పతాగి భార్యను కత్తి తో పొడిచి చంపేందుకు వెంటపడ్డాడు. సునీల్ భార్యది అదే గ్రామం కావడంతో భర్త నుండి తప్పించుకొని పుట్టింటికి చేరుకుంది. సునీల్ అక్కడికి కూడా చేరుకొని తన భార్యను ఇంటికి పంపాలని అత్త పసుపుల కళావతి తో గొడవకు దిగాడు. ఈ విషయంపై అత్త అడ్డు చెప్పడంతో పైశాచికంగా ఆమెపై దాడి చేసి కత్తితో నాలుగు పోట్లు పొడిచారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక మహిళలు కొందరు సునీల్ కు దేహశుద్ధి చేశారు. స్పృహ కోల్పోయిన కళావతిని చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందింది. ఎస్ఐ జగన్మోహన్ పోలీసు సిబ్బందితో రాత్రికి రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని ఈ విషయంపై విచారణ జరుపుతూ ఉన్నారు.

**భర్తను కోల్పోయి కూలి పనులు చేసుకుంటూ....**

కడమలకాలువ గ్రామానికి చెందిన పసుపుల కళావతి భర్త పది సంవత్సరాల క్రితమే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తోంది. అతి పేద కుటుంబానికి చెందిన పశుపు ల కళావతి ఈ క్రమంలో బతుకు బండిని లాగించేందుకు తన ఇద్దరు ఆడపిల్లలు మరో కొడుకును పోషించేందుకు కూలి పనులు చేసుకుంటూ బ్రతుకుతూ ఉంది. కళావతి పెద్దకూతురైన ఎస్తేరును కొప్పుల సునీల్ రెండు సంవత్సరాల క్రితమే ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని తెలుస్తోంది. పెయింటర్ వృత్తిపై బతుకుతున్న సునీల్ కు ఇరువురు సంతానం కలిగారు. పెయింటర్ పని చేస్తూనే తాగుడు వ్యసనానికి సునీల్ బానిస అయిపోయాడు. పెయింటర్ పని చేస్తూ తప్ప తాగి ఇంటికి వచ్చి తరచూ భార్యతో గొడవ పడుతూ ఉండేవాడని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితులలో శనివారం రాత్రి భార్యతో గొడవపడి భార్యను హత్య చేసేందుకు ప్రయత్నించాడు. దీనికి అత్త అడ్డు రావడంతో విచక్షణ కోల్పోయి అత్త కళావతిని దారుణంగా పొడిచి చంపాడు. భర్త పైశాచికత్వానికి పశువుల కళావతి బలి కావడంతో ఆమె కూతురు ఎస్తేరు ఇద్దరు పిల్లలతో అనాధ అయిపోయింది. తల్లిని కోల్పోవడంతో ఆమె కూతురు స్పందన, కొడుకు అంబేద్కర్ అనాధలైపోయారు. ఓ





తాగుబోతు ప్రవర్తన కారణంగా రెండు కుటుంబాలు వీధిన పడ్డ పరిస్థితిలు ఏర్పడ్డాయి. జరిగిన సంఘటనపై కడమలకాలవ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**విచ్చలవిడిగా బెల్టు షాపులు** కడమల కాలువ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను నిర్వహిస్తూ ఉన్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ఉండటంతో మందుబాబులకు అందుబాటులో మందు యదేచ్ఛగా దొరుకుతుంది. గ్రామంలో బెల్టు షాపులను వెంటనే ఎత్తివేసే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని మహిళలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు. కడమల కాల్వ గ్రామం తో పాటు మిగతా గ్రామాలలో కూడా బెల్ట్ షాపులు యదేచ్ఛగా బహిరంగంగా కొనసాగుతూ ఉన్నాయి.

## నేటితో ముగియనున్న ఎ.పి. మోడల్ స్కూల్ ఆరవ తరగతి దరఖాస్తు తేది.



**బేతంచెర్ల మార్చి 29 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలో గొరుమాను కొండ గ్రామ పరిధిలో ఉన్న ఎపి.మోడల్ స్కూల్ నందు, 6 వ తరగతికి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసు కోవాలనుకునే విద్యార్థులకు నేటితో అనగా 30/03 /2026 సోమవారం తో ఆఖరు తేదీ అని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి.మరియ దాస్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు,6 వ తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చుని, ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక కాబడిన విద్యార్థులకు 6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యా బోధన అందుబాటులో ఉంటుందని, బేతంచెర్ల మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో 5 వ తరగతి పూర్తి చేసుకుంటున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు,ఏప్రిల్ 12వ తేదీ నాడు ఏపీ మోడల్ స్కూల్ గొరుమానుకొండ నందు, ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, రాబోయే విద్యా సంవత్సరంలో విద్యా బోధన ప్రారంభ మవుతుందని ఆదివారం తెలియ జేశారు.



# 44 ఏళ్ల పసుపు పండుగ: బడుగుల గుండెల్లో 'ఎన్టీఆర్' ప్రభంజనం

### 9 నెలల్లోనే ఢిల్లీ పీఠాన్ని కదిలించిన చైతన్య రథానికి నేటితో 44 వసంతాలు

**నంది పత్రిక -ప్యాపిలి** తెలుగు రాజకీయం అంటే 'ఆయన'కు ముందు, 'ఆయన'కు తర్వాత అని చరిత్ర సాక్ష్యం చెబుతోందని డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి కబడ్డి పోటీల విజేతలకు బహుమతులు అందించారు. అదేవిధంగా పార్టీ టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ 1982 మార్చి 29న ఒక ఆశయం కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీ, నేడు 44వ వసంతంలోకి అడుగుపెడుతోంది. వెండితెర వేల్పుగా కోట్లాది మంది గుండెల్లో కొలువైన నందమూరి తారక రామారావు, కేవలం తొమ్మిది నెలల కాలంలోనే ప్రాంతీయ పార్టీ జెండాను ఢిల్లీ ఎర్రకోటపై రెపరెపలాడించిన వైనం భారత రాజకీయాల్లోనే ఒక అద్భుతం.

**ఆత్మగౌరవ నినాదంతో ప్రభంజనం** తెలుగు వారి ఆత్మగౌరవం దెబ్బతిన్న వేళ, "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అన్న నినాదంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. అప్పటి వరకు రాజకీయాలకు ఆమడ దూరంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేశారు. కేవలం 9 నెలల స్వల్ప వ్యవధిలో కనీవినీ ఎరుగని రీతిలో అధికారంలోకి వచ్చి, అప్పటి ఏకఛత్రాధిపత్యానికి చరమగీతం పాడారు.



**బడుగుల పక్షపాతి.. విప్లవాత్మక పథకాలు** ఎన్టీఆర్ అంటే కేవలం ఒక ముఖ్యమంత్రి కాదు, అనగారిన వర్గాల గొంతుక. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు సామాజిక మార్పుకు నాంది పలికాయి: రూ. 2 లకే కిలో బియ్యం: ఆకలి లేని సమాజం కోసం ఆయన వేసిన బలమైన పునాది. పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు: గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులను పీడిస్తున్న భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి, పేదలకు విముక్తి కలిగించారు. మండల వ్యవస్థ: పరిపాలనను సామాన్యుడి ముంగిటకు తెచ్చారు. మహిళా సాధికారత: ఆస్తిలో సమాన హక్కు కల్పించి, మహిళా వర్సిటీని స్థాపించి మహిళల గౌరవాన్ని పెంచారు.

**ఢిల్లీ స్థాయిని శాసించిన ధీశాలి** ప్రాంతీయ పార్టీ అంటే కేవలం రాష్ట్రానికే పరిమితం కాదని, కేంద్రంలో చక్రం తిప్పగల శక్తి ఉందని నిరూపించిన ఘనత ఆయనదే. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా ప్రాంతీయ పార్టీని నిలబెట్టి, జాతీయ రాజకీయాల్లో తెలుగువాడి సత్తా చాటారు. నేషనల్ ఫ్రంట్ స్థాపనలో కీలక పాత్ర పోషించి, దేశ ప్రధానులను నిర్ణయించే స్థాయికి ఎదిగారు.

**నేడు 44వ పుట్టినరోజు వేడుకలు**

ఈరోజు పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న వేళ, తెలుగు రాష్ట్రాల్లో పసుపు పండుగ వాతావరణం నెలకొంది. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడిగా ఎన్టీఆర్ కీర్తి అజరామరం. 44 ఏళ్ల క్రితం ఆయన వెలిగించిన చైతన్య జ్యోతి నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

## నెట్టకల్ లో ఘనంగా 44వ టిడిపి ఆవిర్భావ వేడుకలు



**నంది పత్రిక ప్రతినిధి ఆదోని** ఆదోని డివిజన్ పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో ఆదివారం ఘనంగా 44వ టిడిపి ఆవిర్భావ వేడుకలు ను ఆ గ్రామ టిడిపి నాయకులు, టిడిపి కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు నెట్టికల్ టిడిపి మాజీ సర్పంచ్ ఈరన్న, నెటెకల్ గ్రామ టిడిపి ఇంచార్జ్ నాగరాజు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నిదానంతో తెలుగుదేశం పార్టీ ని స్థాపించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు నీ స్మరించుకుంటూ ఈరోజు ఇంత ఘనంగా ఆవిర్భావ వేడుకలను జరుపుకుంటున్నమన్నారు పేదవాడికి రెండు రూపాయలు బియ్యం ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీ రామారావుది అన్నారు భారతదేశ చరిత్రలోనే పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ పేదవాడికి నేనున్నానంటూ ఆరోజు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఘనత ఎన్టీ రామారావుది అన్నారు 72వ బూతు ఇంచార్జ్ రవీంద్ర సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ వీర రెడ్డి మాట్లాడుతూ ఎన్టీ రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి ఆయన అడుగుజాడల్లో చంద్రబాబు నాయుడు పార్టీని ఒక క్రమశిక్షణ పార్టీగా నడుపుతూ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత చంద్రబాబుది అన్నారు జై చంద్రబాబు జై లోకేష్ బాబు జై తెలుగుదేశం అనే నినాదంతో వారికి జై కొట్టారు ఈ కార్యక్రమంలో నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు 73వ బూత్ ఇంచార్జ్ ఆంజనేయులు, శ్రీనివాసులు మరియు టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నందమూరి తారక రామారావు.





### పేద ప్రజలకోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి నందమూరి తారక రామారావు చాటి చెప్పారని,పేద ప్రజలకోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ నీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు మార్చి 29, 1982న స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో 44 వసంతాలు పూర్తి చేసుకుంది అన్నారు. భారతదేశంలో అత్యధిక కార్యకర్తలతో నిలిచిన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఈ సందర్భంగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల తులసి వనం లో ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శ్రీనివాస్ సెంటర్‌లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహం వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీతో బయలుదేరి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, తెలుగువారి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. పార్టీ స్థాపించిన కొద్ది కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పొందుతూ అధికారంలోకి రావడం తెలుగుదేశం పార్టీ గొప్పతనమని చెప్పారు. అలాగే, తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాలు ఢిల్లీ పాలకుల అహంకారాన్ని సైతం తగ్గించేలా ప్రజల తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకం వల్లే నేటికీ ఇది బలమైన ప్రాంతీయ పార్టీగా కొనసాగుతోందని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని, కార్యకర్తలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వారి కుటుంబాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ ఇదేనని వివరించారు. స్వర్గీయ ఎన్టీఆర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని విజయవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. యువతకు దిక్సూచిగా నిలుస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తున్న నారా లోకేష్ కృషిని కూడా అభినందించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా పలు కీలక కార్యక్రమాలు చేపడుతూ, పరిశ్రమలు, పెట్టుబడులు, సంక్షేమ పథకాలు, సమయానికి జీతాలు వంటి అంశాల్లో ప్రజలకు నమ్మకాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఇటీవల అసెంబ్లీలో అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయడం ద్వారా రాష్ట్రానికి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చిందని, దీనివల్ల ప్రజలు మరియు పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. చివరిగా, తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## చంద్రపల్లిలో పసుపు పండుగ ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

### ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**నందిపత్రిక -ప్యాపిలి** మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సేవకే అంకితమై ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని, కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు.

**ఉత్సాహంగా ఎద్దుల బండ్ల లాగుడు పోటీలు:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చంద్రపల్లిలో నిర్వహించిన ఎద్దుల బండ్ల లాగుడు పోటీలను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. భక్తి, సాంస్కృతిక వాతావరణం మధ్య జరిగిన ఈ పోటీలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే ఇటువంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపేందుకు ఇలాంటి పండుగలు మరియు పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు...








**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )**

నంద్యాల బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న శ్రీ సంకల్ప ఒలింపియాడ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన స్వాగత నృత్యంతో ప్రారంభమై, అనంతరం దీపప్రజ్వలన కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో చైర్మన్ సుధాకర్ , ఆయన సతీమణి రమ్య రెడ్డి , ప్రిన్సిపాల్ దివ్య కోషి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. యూ.కే.జీ చిన్నారుల అందమైన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ,"పిల్లలలో విద్య అంటే కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా, విలువలు, ఆత్మవిశ్వాసం మరియు మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడం ముఖ్యమని, ఈ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు....అలాగే, "ప్రతి చిన్న అడుగు ఒక పెద్ద విజయానికి నాంది. ఈరోజు ఈ గ్రాడ్యుయేషన్ వేడుక వారి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి" అని అన్నారు... ప్రిన్సిపాల్ కూడా పిల్లల అభివృద్ధి, వారి సాధనలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ దశలను సూచిస్తూ పిల్లలు ఒక్కొక్కరిగా రింగ్స్ ద్వారా ప్రవేశించడం జరిగింది. ఇది వారి విద్యా ప్రయాణాన్ని ప్రతిబింబిస్తూ, వారు సాధించిన విజయాలను గుర్తుచేసే విధంగా రూపొందించబడింది. అదేవిధంగా, పిల్లల చేతుల ద్వారా 'విజ్ఞాన దీపం' అందించడం ద్వారా పాఠశాల వారు విద్య అనే వెలుగును వారికి అందించినట్లు భావోద్వేగంగా ప్రతిబింబించారు. కిచెన్ డాన్స్, పీకాక్ డాన్స్, ఏంజెల్ డాన్స్, మోనో యాక్ట్..వంటి వివిధ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో కలిసి స్టేజ్‌పై నృత్యాలు చేసి, ఆ రోజును మరింత ప్రత్యేకంగా మార్చుకున్నారు. ఈ సందర్భం వారికి జీవితాంతం నిలిచే మధుర జ్ఞాపకంగా నిలిచింది. గ్రాడ్యుయేట్ అయిన 54 పిల్లలకు సర్టిఫికెట్లు, మెడల్స్ మరియు వారి ఫోటోలతో ప్రత్యేకంగా తయారు చేసిన బహుమతులు అందజేశారు. కార్యక్రమ ప్రాంగణం పిల్లల ఫోటోలు మరియు వారి జ్ఞాపకాలతో అలంకరించబడుతూ రంగురంగుల వాతావరణాన్ని సృష్టించింది. మొత్తం కార్యక్రమం ఆనందభరితంగా, ఆహ్లాదంగా నిర్వహించబడింది...చివరిగా పాఠశాల నిర్వహణ వారు... పిల్లలకు తొడ్పడిన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, రుచికరమైన అల్పాహారాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ముగించారు.









# కాంపౌండ్ లేక స్కూల్‌లో అనుచిత కార్యకలాపాలు గ్రామస్థుల ఆవేదన

## జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు కాంపౌండ్ వాల్ కావాలి చైర్మన్ విజ్ఞప్తి



**పోరుమామిళ్ల, మార్చి 29(నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సిద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాలకు సరైన కాంపౌండ్ వాల్ లేకపోవడంతో సెలవు దినాలు, రాత్రి సమయాల్లో అనుచిత కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో పాఠశాల వాతావరణం దెబ్బతినడంతో పాటు విద్యార్థుల భద్రతపై కూడా అనిశ్చితి నెలకొంది. ఇకపోతే, పాఠశాల ఆవరణలో ఇప్పటికే ఉన్న పాత కాంపౌండ్ వాల్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడైనా కూలిపోవచ్చనే ప్రమాదంలో ఉంది. ఇది విద్యార్థులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ విషయంపై పాఠశాల చైర్మన్ కటారి వెంకట కృష్ణయ్య స్పందిస్తూ, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే కొత్త కాంపౌండ్ వాల్ నిర్మించాలని, అలాగే పాడైన గోడలను మరమ్మతులు చేయాలని ఉన్నతాధికారులను కోరారు. విద్యార్థులు సురక్షిత వాతావరణంలో చదువుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, దీనిపై ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు.



# నంద్యాలలో మిన్నంటిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు







## ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘనంగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు, సీనియర్ నాయకులకు సన్మానం

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )**

నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పార్టీకి జై కొడుతూ ఉత్సాహంగా సాగారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ర్యాలీ అనంతరం పార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువుటద్దం తెలుగుదేశం పార్టీ అని అన్నారు . "పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నందమూరి తారకరామారావు గారు 44 ఏళ్ల క్రితం ఈ పార్టీని స్థాపించారని . నాటి నుండి నేటి వరకు టీడీపీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని తెలిపారు . "నాడు ఎన్టీఆర్ వేసిన పునాదిపై, నేడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని . సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు . నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి, మైనార్టీల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని . కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ జెండాను మోసిన కార్యకర్తలే మా బలం. వారి త్యాగాల వల్లే పార్టీ నేడు ఈ స్థాయిలో ఉందని . సీనియర్ నాయకుల అనుభవం, యువ నాయకత్వ ఉత్సాహం కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రతి కార్యకర్త పనిచేయాలని . ఎన్టీఆర్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి క్రమశిక్షణతో, నిబద్ధతతో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న పలువురు టిడిపి సీనియర్ నాయకులను మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి వారితో కలిసి భోజనం చేశారు . పార్టీ అభివృద్ధిలో వారి పాత్ర చిరస్మరణీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దిదేకుల దస్తగిరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొప్పుల శివ నాగిరెడ్డి, కంచర్ల సురేష్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, జైనాబి, శ్రీదేవి, నాగార్జున, దేవస్థానాల చైర్మన్లు చలం బాబు, డాక్టర్ అనిల్ కుమార్, బెండకాయల ఇస్మాయిల్ పాల్గొన్నారు

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రారంభించిన నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**జిల్లా జట్టుకు ఎంపికైన వారు జూన్ నెలలో గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు: జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి**

**చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో,ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ చైర్మన్ రాజేష్ సౌజన్యంతో ఆదివారం స్థానిక ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియంలో 15 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేరువేరుగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలలో పాల్గొనడం వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం అలబడుతుందని , తద్వారా చిన్న విషయాలకు కృంగి పోకుండా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలలో క్రమం తప్పని నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జూన్ నెలలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ల తేదీలను ప్రకటించిందని, తదనుగుణంగా జిల్లా జట్టు ఎంపిక టోర్నమెంట్లు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ వెంకటరావు, టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత,150 మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నంద్యాల ఐఎంఏ, కర్నూలు కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు




## సదస్సులో ప్రసంగించిన కర్నూలు కిమ్స్ కడల్స్ తల్లి,చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు చిన్నపిల్లల వైద్యంలో వివిధ అంశాలపై ప్రసంగించిన చిన్నపిల్లల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రసూన, చిన్నపిల్లల క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రవికిరణ్, నవజాత శిశువుల వైద్య నిపుణులు డాక్టర్ అబ్దుల్ నవీద్

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )**

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి కడల్స్ తల్లి,చిన్నపిల్లల వైద్య విభాగం సహకారంతో స్థానిక ప్రైవేట్ హోటల్ సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,జాతీయ ఐ.ఎం.ఎ. కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు.

కర్నూలు కిమ్స్ ఆసుపత్రి చిన్నపిల్లల శస్త్ర చికిత్స వైద్యనిపుణులు డాక్టర్ సాయి ప్రసూన చిన్నపిల్లలలో మూత్ర వ్యవస్థ శస్త్ర చికిత్సలు, చిన్నపిల్లల అత్యవసర చికిత్సలో నూతన విధానాలపై డాక్టర్ రవి కిరణ్ , నవజాత శిశువుల వైద్య చికిత్సలో ఆధునిక విధానాలపై డాక్టర్ అబ్దుల్ నవీద్ లు మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు.

**ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరపున జ్ఞాపికలు అందించి సత్కరించారు.** ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల ఐ.ఎం.ఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, కిమ్స్ ఆసుపత్రి పరిపాలన సిబ్బంది నందయ్య,ఫయాజ్ అహ్మద్,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.



సోమవారం 30 - 03 -2026

# డోన్‌లో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం





## ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

## ఎన్టీఆర్ ఆశయాలే మనకు మార్గదర్శకం: ఎమ్మెల్యే

**నంది పత్రిక –డోన్** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం డోన్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత ఆయన పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

**సిద్ధాంతాలే మన బలం** ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది పల్లె ప్రజల సంక్షేమం కోసం ఉద్భవించిన ఒక గొప్ప సామాజిక ఉద్యమం అని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలు నేటికీ ప్రజలకు వెలుగు చూపే మార్గదర్శకాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులైన రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు మరియు వ్యవసాయాభివృద్ధి కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట**డోన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు."నాయకుల వల్ల కాదు, కార్యకర్తల అంకితభావం వల్లే పార్టీ బలపడుతుందని కార్యకర్తల కష్టం, సేవా భావమే మాకు అసలైన స్ఫూర్తి అన్నారు.

**కార్యకర్తలకు గౌరవం.. ఆత్మీయ ఆలింగనం**కార్యక్రమంలో భాగంగా పార్టీ కోసం సుదీర్ఘ కాలంగా శ్రమిస్తున్న సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు.

అనంతరం కార్యకర్తలతో కలిసి ఆత్మీయంగా భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వెంటనే స్పందించడమే కార్యకర్తల ప్రధాన లక్ష్యం కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కసాగారం లక్ష్మిరెడ్డి, వలసల రామకృష్ణ,ఫణి రాజ్, కేశవయ్య గౌడ్, కుమ్మరి సుధాకర్,సుదర్శన్, రాఘవేంద్ర గౌడ్,శేష్ పణి గౌడ్, డిష్ శ్రీను, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విజయవంతంగా 66వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..

## ముఖ్య అతిథిగా పాల్గొనీ మెడికల్ క్యాంప్ ప్రారంభించిన విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 66వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి పదెకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరఫున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన తండ్రి లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమనీ అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 66వ మెగా వైద్య శిబిరంలో 1000 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి, ముక్కు, గొంతుకు సంబందించిన జబ్బులకు, దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.



# శాంతి భద్రతలకు భంగం కలుగజేసే వారి పై ఇలాంటి చర్యలు తప్పవు

### ఒకరి పై జిల్లా బహిష్కరణ ...

### ఇప్పటివరకు 9 మంది జిల్లా బహిష్కరణ .

### కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ఆా. సిరి ఐఏఎస్

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్







**కర్నూలు నంది పత్రిక.....** జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒకరి పై జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆా. సిరి ఐఏఎస్ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ లు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు.

**జిల్లా బహిష్కరణకు గురైన** ఈ వ్యక్తి కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం, బుధవారపేట లో నివాసం ఉంటున్న వ్యక్తి.

1) పోలిశెట్టి అశోక్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో ఈ వ్యక్తి పై కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆా. సిరి ఐఏఎస్ ఆదివారం జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలిశెట్టి అశోక్ పై రౌడీషీట్ నెంబర్ 340 ఉంది. క్రిమినల్ కేసులలో నిందితులుగా ఉన్నారు. ఈ వ్యక్తి పై గతంలో తీవ్రమైన నేరాలకు, ముఖ్యంగా హత్యలకు సంబంధించిన కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించినందున , ప్రజల్లో భయాందోళనలు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో చట్టపరమైన నిబంధనల ప్రకారం జిల్లా బహిష్కరణ విధించినట్లు తెలిపారు. పై తెలిపిన కేసుల్లో పలు మార్లు రిమాండ్ కు వెళ్లినప్పటికీ కూడా ఇతడి ప్రవర్తనలో ఎటువంటిమార్పు రాకపోగా, మరి ఎక్కువగా వివిధ రకాల కేసులలో పాల్గొంటున్నారని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ యొక్క ప్రతిపాదనల మేరకు ఇతని యొక్క క్రిమినల్ రికార్డులను నిశితంగా పరిశీలించిన మీదట జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఐఏఎస్ ఈ రోజు ఈ వ్యక్తి పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ మాట్లాడుతూ...

**జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన తొమ్మిది మంది పై**

1)వడ్డే రామాంజనేయులు 2) పటాన్ ఇమ్రాన్ ఖాన్ 3) వడ్డే తులసి కుమార్ 4) వడ్డే రేవంత్ కుమార్ 5) వడ్డే శివ కుమార్ 6) మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు 7) కుర్వ మధు ఏ పుండుకూర మధు 8) మిట్టగేరి కుర్వ మధసూధన్ ఏమధు 9) పోలిశెట్టి అశోక్ ల పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలుగజేసే వారి పై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని, అరాచక శక్తులుగా మారి , ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలుగ జేసే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అటువంటి వారి పై జిల్లా బహిష్కరణతో పాటు గా పీడి యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని, ప్రశాంతంగా, మంచిగా, బుద్ధిగా జీవించాలని జిల్లా ఎస్పీ కోరారు.ఇటువంటి చెడు నడత కలిగిన చాలా మంది పేర్లు జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని, మంచి ప్రవర్తనతో జీవించాలని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కర్నూలు నంది పత్రిక....** ఉలిందకొండ గ్రామంలో పాణ్యంఎమ్మెల్యే నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ 'ఇవి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అదేవిధంగా మండలం నాయకులు విచ్చేసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపద్యక్షులు నందమూరి తారక రామారావు కి & ఉలిందకొండ ముద్దుబిడ్డ మాజీ మంత్రివర్యులు బివి మోహన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి.. పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.తదనంతరం పార్టీ నాయకులు గ్రామ ప్రజలతో కలిసి 10 ఖ+ లా భారీ కేక్ కటింగ్ చేసి ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగినది, మరియు టిడిపి నాయకులందరూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగుజాతి ఆత్మగౌరవం నుండి పుట్టిందని తెలుగు ప్రజల కోసమే పనిచేస్తుందని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే పార్టీ కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే అని విన్నవించారు, అదేవిధంగా ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ ఈవి రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఏ ఒక్కరు కూడా అధైర్య పడవద్దని కాస్త సహనం ఉంటే ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీలో న్యాయం జరుగుతుందని ప్రసంగించారు, అలాగే ఉలిందకొండ గ్రామంలో కొందరు నాయకులు వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నారని అటువంటివారు ఇలా చేయడం మంచిది కాదు అని కార్యకర్తలకు తెలియజేయడం జరిగినది, అదేవిధంగా టీడీపీ రాష్ట్రపార్టీ ఆదేశాలతో కల్లూరు మండలంలో ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైనటువంటి కల్లూరు మండలం నుండి మార్కాపురంరామాంజనేయులు ని మరియు బొల్లవరం విజయ్మరియు ఉలిందకొండ గ్రామం నుండి యుద్ధం శ్రీకాంత్ కు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఉలిందకొండ గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది, మరియు గ్రామ సీనియర్ నాయకులైనటువంటి బోయ గాలెన్న ని సన్మానించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఈవి రమణ , యుద్ధం శ్రీనివాసులు, మురళి, బట్టు సుబ్బరాయుడు, బోయ వెంకటేశ్వర్లు, మొల్లశాలు, గౌండ నాగేశ్వరరావు, బట్టు మనోహర్, చిన్న రాజు , కరీం,నన్నూర్ షేక్షా, యుద్ధం శ్రీకాంత్, షేక్షావలి,విక్రమ్,నరేష్, మధు కిరణ్,చాకలి నారాయణ, భరత్, శేఖర్, విజయరాజు,మౌలాలి, గొల్ల మహేంద్ర, అశోక్,హరికృష్ణ, కొల్లంపల్లి తండా శంకర్ నాయక్, ఏరకత్వ గ్రామం నుండి నాగేష్, మధు, టిడిపి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రభుత్వ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి.

### విద్య, ఆరోగ్యం, ఆహారంపై ప్రత్యేక దృష్టి.

### ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు).



**కర్నూలు, నంది పత్రిక....** ప్రభుత్వం అందిస్తున్న విద్యా, వసతి, ఆరోగ్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం విద్యార్థులను ప్రోత్సహించారు. ఆదివారం ఆదోని మండలం అరెకల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం బాలికల వసతి గృహాన్ని ఎస్సీ కమిషన్ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ.. రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నాయా? వసతులు సక్రమంగా ఉన్నాయా? అధ్యాపకులు పాఠాలు అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారా? అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా, వసతి గృహంలో అందిస్తున్న భోజనంపై కూడా విచారణ చేసి, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అని పరిశీలించారు. భోజన హాల్, వంటగది, స్టోర్ రూమ్‌లను స్వయంగా తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మేకల భిక్షం, ప్రతి విద్యార్థి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తనిఖీ అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తిగా అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) చేయడం ద్వారా వారికి ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ వెంకట రాముడు, ప్రిన్సిపల్ ఉమాకుమారి,



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

### అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




**కర్నూలు , నంది పత్రిక....**ఈ నెల 30 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం.




## ఘనంగా ఏఐటియుసి బేతంచర్ల మండల రెండవ మహాసభలు

**బేతంచెర్ల మార్చి 29 ( నందిపత్రిక)** ఏఐటీయూసీ మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఏలియా, తాలూకా.తిరుమలేష్, సహాయ కార్యదర్శిగా కోట్ల.మహాలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తే ప్రభుత్వ పతనానికి ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమేనని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు హెచ్చరించారు, బేతంచెర్ల పట్టణంలోని పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల నందు ఏఐటీయూసీ కార్మిక సంఘం బేతంచర్ల రెండవ మండల మహాసభను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఏలియా అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు పి.సుంకయ్య, ఎన్.రంగనాయుడు, మండల కార్యదర్శి భార్గవ్.యన్న హాజరయ్యారు, మహాసభల ప్రారంభ సూచికగా ఏఐటియుసి అరుణ పథకాన్ని పి.సుంకయ్య ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ.ఏఐటీయూసీ భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం, భారత కార్మిక హక్కుల సాధనకై కార్మిక వర్గ పోరాటాల నుండి 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్, జవహర్ లాల్ నెహ్రూల నాయకత్వంలో సామ్యవాద రాజ్య స్థాపన లక్ష్యంగా, అంతర్జాతీయ కార్మిక వర్గ శ్రేయస్సు ధ్యేయంగా ఆవిర్భవించిన కార్మిక సంఘం ఎఐటియుసీ, దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు పోరాటాలు నిర్వహించిన సంఘం ఏఐటియుసీ, కార్మిక హక్కుల కొరకు, జీవన మెరుగుదల కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఫలితంగా దేశంలో అనేక కార్మిక చట్టాల రూపకల్పన జరిగిందని, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 విధానాన్ని తీసుకురావడం చాలా దారుణం అన్నారు, జిల్లా విభజన తర్వాత గత మూడు సంవత్సరాల కాలంలో కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను చేపట్టి కార్మికులకు ఉద్యోగులకు ఏఐటియుసి ఎర్రజెండా అండగా నిలబడి పోరాటం చేసిందని రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహించేందుకు నందికొట్కూరులో ఏప్రిల్ 6, 7 తేదీలలో జరిగే ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను 4 కోడ్స్ గా తీసుకొని వచ్చి కార్మిక



హక్కులను హరించారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పారని కార్పొరేట్లకు కొమ్ముగాస్తు 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు 12 గంటలు పని చేయాలని అతివేగంగా చట్టాన్ని తీసుకురావడం కార్మికులను శ్రమ దోపిడీ చేయడం, బానిసలుగా చేయడం దుర్మార్గమని ఈ పాలకుల వ్యతిరేక విధానాలపై మరింత తీవ్రమైన ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**ఏఐటియుసీ మండల నూతన కమిటీ ఎన్నిక...**
ఏఐటియుసి మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఏలియా, తాలూకా,తిరుమలేష్, ఉపాధ్యక్షులుగా లక్ష్మన్న, నాగేంద్ర, నాగరాజు, సహాయ కార్యదర్శులుగా మహాలక్ష్మి, మారుతి, సెంట్రింగ్ రాజు, కోశాధికారిగా ధనుంజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా సమితి సభ్యులు సూర్యచంద్రుడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, ఏఐటీయూసీ నాయకులు ఇమ్మానుయేల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐటియుసీ నాయకులు బాలు, గోపి, మధు, చిరంజీవి, శ్యామ్ బాబు, నాగేంద్ర, శ్రీనివాసులు, రామదాసు, శివ, విధాత, తదితరులు పాల్గొన్నారు

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.




**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి 44వ ఆవిర్భావ వేడుకలు అగ్రహారంలో ఘన నిర్వహణ



**పోరుమామిళ్ల, మార్చి 29 (నంది పత్రిక ):**పోరుమామిళ్ల మండలం సిద్ధారం పంచాయతీ అగ్రహారంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి భూతి ఇంచార్జ్ 88 మరియు సిద్ధారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ కటారి వెంకట కృష్ణయ్య యాదవ్, తిరుపతి చిన్న వీరయ్య, కటారి వెంకటయ్య, మోపురి చిన్న ఓబులేసు, మూడెం గురుస్వామి, ఉమ్మగిరి ప్రతాప్, తిరుపతి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఘనముగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళుగా భావించిన టిడిపి పార్టీ

### పేదవారి పార్టీ తెలుగుదేశం పార్టీ



**జూపాడుబంగ్లా మార్చి 29 (నంది పత్రిక )** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని సంత మార్కెట్ నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీ రామారావు ప్రవేశించి రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈరోజు ప్రజల్లో చైతన్యం వచ్చిందంటే అది ఎన్టీఆర్ చేసిన ఘనత అన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా సంక్షేమ కార్యక్రమాలకు బలమైన పునాదులు వేసి ప్రజల గుండెల్లో శాశ్విత బంధువుగా నిలిచిపోయారని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావించి టిడిపి పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారాన్ని చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో ప్రతినిత్యము కల్పించి వారు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందడానికి కృషి చేశారు. నిరంతరం పేదవాడి గుండె చప్పుడుగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ కల్పించి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో 60 సంవత్సరాల వయసులో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసి 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించి తెలుగు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేని కాలంలో తెలుగు ఆత్మగౌరం నినాదముతో చైతన్య రథం ఎక్కి ఎండనకా, వాననకా, దుమ్ము ధూళిని లెక్కచేయకుండా తెలుగు నేతలను నాలుదిక్కుల చుట్టేయడమే పేద బడుగు బలహీన వర్గాలకు పార్టీలో చూడు కల్పించి ఫాస్ట్ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే ఎన్నికల్లో ఘన విజయం సాధించిఅధికారం చేపట్టిన ప్రజల మనిషి అని కొనియాడారు. ఈ కార్యకర్తలు మాజీ సర్పంచ్ సుధాకర్, శాలు, సుబ్బన్న, ఆర్లపాటి నరసింహులు, హరికృష్ణ, చిన్న కృష్ణుడు, రఘు యాదవ్, శ్రీకాంత్ గౌడ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారపు పండుగ

### -భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు



**కొత్తపల్లి - నంది పత్రిక:** ఈస్టర్ పర్వదినంకు ఒక వారం ముందుగా జరిగే మట్టల ఆధివారపు పండుగను క్రైస్తవులు ఆదివారం జరుపుకున్నారు. మండలంలోని గువ్వలకుంట్ల, ఎర్రమఠం, ముసలిమడుగు, సింగరాజుపల్లె, శివపురం, లింగాపురం గ్రామాలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో సీఎస్ఐ సంఘం పాస్ట్రేట్ చైర్మన్ భరత్ దివాకర్ బాబు, గువ్వలకుంట్ల, జి.వీరాపురం గుమ్మడాపురం, కొత్తపల్లిలో ఆర్సీఎం సంఘం ఫాథర్ బేర్నాడ్, కొక్కెరంచ, దుద్యాల గ్రామాలలో సీఎస్ఐఐ సంఘం పాస్ట్రేట్ చైర్మన్ సీహెచ్ రవికుమార్ల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈత, ఖర్జూర మట్టలు చేత పట్టుకొని గ్రామాలలోని వీధులవెంట యేసు క్రీస్తు శిలువలో అనుభవించిన శ్రమలను. ఆయన పొందిన మరణాన్ని గుర్తు చేసుకుంటూ కీర్తనలు పాడుతూ ర్యాలీలు నిర్వహించారు. ప్రపంచమంత శాంతిని చేకూర్చాలని, శాంతి మార్గంలో అందరు నడవాలని ప్రార్థనలు చేశారు.



## డోన్ నియోజకవర్గంలో రూ. 34 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### పేదలకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**నంది పత్రిక -డోన్** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఒక గొప్ప వరమని డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, వివిధ ఆరోగ్య సమస్యలు మరియు అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ. 34,00,000 (ముప్పై నాలుగు లక్షల రూపాయల) విలువైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీదైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుందని అన్నారు. అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు మరియు ఇతర సంక్షేమ కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంపిణీ చేసిన భారీ మొత్తంతో తమకు ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వలసల రామకృష్ణ, కేశవయ్య గౌడ్, వెంకటరమణ గౌడ్,శేష్ పణి గౌడ్ పాల్గొన్నారు.

## కార్యకర్తలను సన్మానించిన ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 29:** తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆత్మకూరులో సీనియర్ కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బండి ఆత్మకూరుకు చెందిన నజీర్ అహ్మద్, కోడి పుల్లయ్య, సింగవరం రామసుబ్బయ్య, అబ్దుల్ కలాం లను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సన్మానించారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటూ కార్యకర్తలుగా నేటికీ పనిచేస్తున్న మీ సేవలను ఎప్పటికీ మర్చిపోలేము అని బుడ్డా వ్యాఖ్యానించారు. బండి ఆత్మకూరు మండలం తో పాటు వెలుగోడు ఆత్మకూరు ప్రాంతాలకు చెందిన సీనియర్ కార్యకర్తలను కూడా ఎమ్మెల్యే సన్మానించారు. ఇదిలా ఉండగా మండలంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో స్థాపించిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా మట్టల ఆదివారం సంబరాలు

**కుప్పం, మార్చి 29 ( నంది పత్రిక) :** కుప్పం మండలంలోని ప్రముఖ పాస్టర్ రెవరెండ్ యోనా ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవుని గీతములతో,ఈత మట్టలతో సంఘ విశ్వాసులు, చిన్నారుల సందడి చేశారు. అలాగే సుండేస్కూల్ పిల్లలు, యువకులు భక్తి శ్రద్ధలతో ఈత మట్టలతో వీధులలో తిరుగుతూ పాస్టర్ రెవరెండ్ యోనా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు.లి లిఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ యోనా మాట్లాడుతూ...ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా క్రైస్తవులు పాటిస్తుంటారని తెలిపారు . క్రీస్తు ప్రభువును దేవుని కుమారునిగా, శాంతి దూతగా సర్వమానవాళికి రక్షకుడిగా అంగీకరిస్తూ బెతానియా గ్రామం నుంచి యెరుషలేము వరకు గాడిదపై నగర పురవీధుల్లో ఊరేగించినట్లు బైబిల్ చెబుతోందన్నారు. ఆ ఊరేగింపులో ఆయనను శాంతి దూతగా, దేవునిగా అంగీకరిస్తూ వస్త్రాలను పరచి చేతిలో ఈత మట్టలతో విశ్వాసులు పాల్గొన్నారని తెలిపారు. దానిని పాటిస్తూ ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ఈస్టర్ పర్వదినానికి ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం చిన్నారులు మట్టలకు పూలను అలంకరించి గీతాలు పాడుకుంటూ వీధులలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ పాస్టర్ యోనా, సంఘ విశ్వాసులు, చిన్నారులు పాల్గొన్నారు.



## రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక...** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగావెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ




**కర్నూలు నంది పత్రిక....** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలం 32 వ వార్డు లో వార్డు ఇన్చార్జి నాగరాజు ఆధ్వర్యంలో మరియు 34 వ వార్డులో ఇన్చార్జి మాదన్న ఆధ్వర్యంలో,35 వ వార్డులో ఇన్చార్జి రవిప్రకాష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఎగురవేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ మరియు ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది...

## డోన్ ఎంఎల్ఎ కోట్ల సోమవారం బేతంచెర్ల కు రాక.



**బేతంచెర్ల మార్చి 29 ( నందిపత్రిక).** గౌరవనీయులు మాజీ కేంద్ర మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు,డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి 30/3/2026 సోమవారం,బేతంచెర్ల మండలానికి విచ్చేయుచున్నారు బేతంచర్ల మండలంలో సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు , శేషారెడ్డి నగర్ నందు కూటమి ప్రభుత్వం, ఏర్పడిన 20 నెలలోనే ప్రతిష్టాత్మకంగా పేదలకు నిర్మించిన,గృహాల, గృహప్రవేశానికి, గౌరవ ఎమ్మెల్యే హాజరవుతారు. ఉదయం 11: 00 గంటలకు, బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని, 6 వ వార్డు కౌన్సిల్ నందు, ( శేషారెడ్డి హై స్కూల్ ఎదురుగా) సిసి రోడ్లకు, భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. ఉదయం 11:30 నిమిషాలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, కూటమి నాయకులతో కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం కానున్నారు. కనుక కూటమి నాయకులు కార్యకర్తలు హాజరు కావలయునని బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వారు ఆదివారం తెలియ జేశారు.

## ఎండాకాలం.. ఆరోగ్యం పైలం

సూరీడు నిప్పులు కక్కుతున్నాడు. వారం రోజులుగా విపరీతమైన ఎండలతో ప్రజలు సతమతమవుతున్నారు. పగటి పూట బయటకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. గడిచిన నాలుగైదు రోజులుగా జిల్లాలో సగటు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. ఉదయం పూట, రాత్రంతా చల్లగా ఉంటున్న వాతావరణం మధ్యాహ్నం విపరీతంగా వేడెక్కుతోంది. రాత్రి 8 గంటలు గడిస్తే తప్ప ఎలాంటి మార్పులు ఉండడం లేదు. ఉదయం 10 గంటలకే రోడ్లు, రహదారులు వేడెక్కుతుండడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతు న్నారు. మధ్యాహ్నం సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండలు పెరుగడంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు మొదల య్యాయి. ఉదయం 8 నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. వేకువజామునే నిద్రలేచిన పిల్లలు ఉరుకులు పరుగులతో బడికివెళ్తారు. మధ్యాహ్నం ఇళ్లకు చేరుకుంటారు. ఎండలో తిరిగి ఆరోగ్యాన్ని పాడుచేసుకోకుండా ఈతకు వెళ్లి ప్రాణం మీదకు తెచ్చుకోకుండా పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవా లి. వారి అలవాట్లు, ఆహారం, ఆరోగ్యంపై దృ ష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – **ఆహారం విషయంలో...** ఉదయం బడికి వెళ్లాలంటే పిల్లలు త్వ రగా సిద్ధమవ్వాలి. ఈ సమయంలో పిల్లలు తీసుకునే ఆహారం తెలికపాటిదై ఉండాలి. త్వరగా జీర్ణమయ్యే ఆల్పాహారం ఇవ్వాలి.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి తెలుగుదేశం పార్టీ జెండాను మరోసారి జిల్లాలో రెపరెపలాడిద్దాం








## తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి తప్పక గౌరవిస్తాం

## ఫిరోజ్, ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని నంద్యాల పట్టణంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీవీణ ఫిరోజ్ అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ వేడుకల సందర్భంగా చీవీణ ఫిరోజ్ జిల్లా నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చీఎం ఫిరోజ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర మంత్రివర్యులు చీఎం ఫరూక్ కుటుంబం పార్టీకి అంకితభావంతో సేవలందిస్తోందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎన్ని ఒత్తిడులు ఎదురైనా వెనుదిరగకుండా పార్టీ అభివృద్ధి కోసం పోరాడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అహర్నిశల కృషి వల్లే నేడు తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని అధికారంలోకి రావడం సాధ్యమైందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ వారిని తప్పక గుర్తించి వారికీ తగిన గౌరవం అందిస్తామని తెలిపారు.వైసీపీ పాలనలో జరిగిన అన్యాయాలు, అరాచకాలను తుడిచిపెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా రాష్ట్రంలో అశాంతి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తూ ప్రజలు అలాంటి వారి మాయలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ నాయకత్వంలో నంద్యాల జిల్లా అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను రికార్డు మెజారిటీతో గెలిపించి, జిల్లాలో మళ్లీ టీడీపీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు తప్పక అందిస్తామని హామీనిచ్చారు.అనంతరం జిల్లా నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ పట్ల పునరంకిత భావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి దీర్ఘకాలంగా సేవలందించిన నాయకులను ఘనంగా సన్మానించి, వారితో కలిసి ఆత్మీయంగా ముచ్చటిస్తూ భోజనం చేసారు ఈ కార్యక్రమంలో మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ ˜ాం సుబ్బారెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు శ్రీశైలం బోర్డు డైరెక్టర్లీ జిల్లెల్ల శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ దూదేకుల జైనబి, టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ రామకృష్ణ, మహబూబ్ బాషా,జనార్దన్,బింగుమళ్ళ శ్యాం,దండే నరేష్, సౌభాగ్య, హరినాథ్, హరి (ఆయిల్), గోవిందా నాయుడు, బుగ్గా రాముడు మరియు పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల విషయంలో రాజ్యాంగం ఉల్లంగన చేస్తున్న ప్రభుత్వాలు...




**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )**రాజ్యాంగంలోని 12,25,26 ఆర్టికల్ ప్రకారం ప్రభుత్వాలు దేవాలయాల నిర్వహణ చేయడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది....అని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు....హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి ముసాయిదా చట్టం నమూనా బిల్లును ఈరోజు నగరంలోని ప్రథమ నంది దేవస్థానంలో జిల్లాలోని ప్రముఖులకు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం అయినది.పూజ్య స్వామీజీ అభినవ శంకరానంద స్వామి మాట్లాడుతూ దేవాలయ నిర్వహణ పూర్తిగా హిందువులే చేసుకోబోతున్నారని,చిన్న ఉద్యోగం నుంచి పెద్ద స్థాయిలో ఉండే బాధ్యత వరకు అందరూ హిందూ సంప్రదాయాన్ని ఆచరించే వారు ఉండబోతున్నారని,అన్యమతస్తులకు ఏమాత్రం తావులేని వ్యవస్థ ఏర్పాటు అవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షులు మాలిగి వ్యాసరాజు మాట్లాడుతూ దేవాదాయ శాఖ స్థానంలో రాజ్య దార్మిక పరిషత్ ను రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ రాజ్య ధార్మిక పరిషత్ ద్వారానే భవిష్యత్తు రోజుల్లో రాష్ట్రంలోని అన్ని దేవాలయాల యొక్క కార్యకలాపాలు జరగబోతున్నాయని తెలిపారు.రాజ్య ధార్మిక పరిషత్ తర్వాత జిల్లా ధార్మిక పరిషత్తు మరియు ఆలయధార్మిక పరిషత్తు ఉంటాయని కేవలం ఈ మూడు స్థాయిలలోనే దేవాలయం ఉండబోతుందని,

**ఇది చాలా సరళతరమైనదని వారు చెప్పారు.** విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్య ధార్మిక పరిషత్ ఏర్పడిన తర్వాత అన్యాక్రాంతమైన దేవాలయ స్థలాలను ఆస్తులను తిరిగి దేవాలయమున అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని రాజకీయ నాయకుల జోక్యం ఇకమీదట దేవాలయాల్లో ఉండబోదని వారు స్పష్టం చేశారు. విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో క్రియాశీలంకంగా పనిచేసే వారికి గ్రామ సర్పంచి నుండి పార్లమెంటు మెంబర్ దాకా ఏ పదవిలో ఉన్నా కూడా దేవాలయ కమిటీల్లో ఇకమీదట ఉండబోరని వారు బలంగా చెప్పారు..ఈ కొత్త చట్టంలో ఎటువంటి రాజకీయాలు గాని ఏ ఆధ్యాత్మిక సంస్థల యొక్క ప్రమేయం గాని ఉండబోదని వారు స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో శ్రీ అభినవ శంకరానంద స్వామి,ప్రాంత ఉపాధ్యక్షులు మాలిక వ్యాసరాజు జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి , జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ జిల్లాలోని అర్చకులు, పురోహితులు,న్యాయవాదులు, మరియు విశిష్ట వ్యక్తులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# నాకు నా పిల్లలకు న్యాయం చేయండి మహాప్రభో..

## రాళ్లపల్లి ప్రశాంతి మరియు పిల్లలు ఆవేదన

**బద్వేల్, మార్చి 29( నంది పత్రిక )** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం గిరి నగర్ కు చెందిన రాళ్లపల్లి ప్రశాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా పేరు రాళ్లపల్లి ప్రశాంతి(29) భర్త గుర్రం మధుసూదన్ వృత్తి గృహిణి అయిన నేను మనవి చేయడం ఏమనగా మా తల్లిదండ్రులైన రాళ్లపల్లి గురయ్యా రాళ్లపల్లి బాల గుర్రమ్మలకు మేము ఇద్దరం కుమార్తెలము. ఒక కుమారుడు సంతానం అందులో నేను మొదటి కుమార్తెను. నాకు నా భర్త అయిన గుర్రం మధుసూదన్ తో 26/5/2019వ తేదీన పోరుమామిళ్లలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఇరువురి కుటుంబ సభ్యులు మరియు పెద్దల సమక్షంలో వివాహం అయినది. ప్రస్తుతం నా భర్త బద్వేలు మండలం వీరపల్లె పంచాయతీకి వీఆర్వో గా పని చేయుచున్నాడు. మా వివాహ సమయంలో నా తల్లిదండ్రులు నా భర్తకి కట్నం కింద 15 తులాల బంగారం. ఐదు లక్షల రూపాయలు కట్నం ఇచ్చినారు. నా భర్తకి గతంలో వేరే అమ్మాయితో వివాహం అయ్యి విడాకులు తీసుకున్నారు. ఆ విషయము మాకు చెప్పకుండా మా అత్త మామ దాచిపెట్టి పెళ్లి చేశారు. పెళ్లి అయిన కొద్ది రోజులకి నా భర్త మా మామ గుర్రం కృష్ణయ్య. మా ఆడపడుచు గుర్రం మణిద్వీపరులు నన్ను అదనపు కట్నం తీసుకొని రమ్మని చీటికిమాటికి నన్ను తిడుతూ కొడుతూ వేధిస్తూ ఉన్నారు. నేను అలాగే వారు పెట్టే బాధలను భరిస్తూ ఉన్నాను. ఈ క్రమంలో పెళ్లి అయిన సంవత్సరం కి నా భర్త. మా మామ. మా ఆడపడుచు ముగ్గురు అదరపు కట్నం తీసుకొని రమ్మని నన్ను వేసి చిత్రహింసలు చేసి కొట్టి. బయటికి గెంటేశారు. నేను మా తల్లిదండ్రుల వద్దకు వెళ్లి విషయం చెప్పగా మా తల్లిదండ్రులు నా భర్తకి నచ్చజెప్పి బాగా చూసుకోమని చెప్పి నన్ను నా భర్త దగ్గర వదిలిపెట్టారు. ఈ క్రమంలో నాకు ఒక పాప ఒక బాబు పుట్టారు. నాకు పిల్లలు పుట్టిన తర్వాత కూడా నా భర్త ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. అంతేకాక నా భర్త వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని నన్ను నా పిల్లల్ని సరిగ్గా చూసుకోకుండా నన్ను శారీరకంగా. మానసికంగా వేధిస్తున్నాడు. నా భర్తకు సపోర్టుగా మా మామ. మా ఆడపడుచు ఇద్దరు ఉంటూ నన్ను శారీరకంగా మానసికంగా వేధిస్తున్నారు. నా భర్తతో అక్రమ సంబంధం గురించి నేను అడగగా నన్ను ఇష్టం వచ్చినట్లు కొడుతున్నాడు. మా మామ మా ఆడపడుచు నా భర్తకు సపోర్టుగా వాడు మగవాడు ఎంతమందినైనా ఉంచుకుంటాడు పెళ్లి చేసుకుంటాడు మర్యాదగా నువ్వు సంసారం చేసుకో లేకుంటే నిన్ను కూడా వదిలేస్తాడు అని బెదిరిస్తున్నారు. ఇప్పటికీ ఎనిమిది నెలల నుండి నా భర్త నన్ను నా పిల్లలను బాగోగులు చూసుకోకుండా వదిలేశాడు. ఇప్పుడు నేను నా పిల్లలు బాడుగ ఇంటిలో ఉంటున్నాము. నేను ఇంటి బాడుగ కట్టడానికి నా పిల్లల పోషణకి. వాళ్ల చదువులకి. నేను ఆర్థికంగా చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నాను. ఈ విషయం పోరుమామిళ్ల తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు కు విన్నవించుకోగా తగు న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఎంత మంది ప్రభుత్వ అధికారులు చెప్పిన తాను ప్రవర్తన మార్చుకోనని అంటున్నారు .కావున నా మీద నా పిల్లల మీద దయవుంచి తగు న్యాయం చేసి నా కుటుంబానికి అతని కి వచ్చే నెల జీతం లో సగభాగం ఇవ్వాలని పిల్లల బాగోగులు చూడాలని ప్రభుత్వ అధికారులు తగు న్యాయంచేస్తారని ఆశిస్తూ కోరుకుంటున్నాను అన్నారు.



# మొండి బకాయిదారుల ఆస్తుల జప్తు

## నగర వ్యాప్తంగా ముమ్మర వసూళ్లు

## గృహాలకు మున్సిపల్ సేవల నిలిపివేత



**కర్నూలు నంది పత్రిక. ...** నగరంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల చెల్లింపులను జాప్యం చేస్తున్న మొండి బకాయిదారుల ఆస్తుల జప్తు ప్రక్రియ వేగవంతం అయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండటంతో, రెవెన్యూ విభాగ సిబ్బంది పన్ను వసూళ్లను ముమ్మరం చేశారు. 50 శాతం వడ్డీ రాయితీ సదుపాయాన్ని వినియోగించుకునేలా పన్నుదారులకు సూచిస్తున్నారు. ప్రతి రోజూ కోటిన్నరకు పైగా వసూళ్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అధిక బకాయిలు ఉన్న పన్నుదారులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, వారి ఆస్తుల జప్తు చర్యలు చేపడుతున్నారు. గృహాలకు తాగునీటి సరఫరా వంటి నగరపాలక సేవలను నిలిపివేయడం వంటి చర్యలు కూడా కొనసాగుతున్నాయి. ఆదివారం సైతం పన్ను వసూళ్లను ముమ్మరం చేశారు. కమిషనర్ పి.విశ్వనాథ్, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో పన్నుల వసూళ్లు కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు పన్నుదారులు సహకరించాలని కోరారు. 31 తరువాత సైతం ఆస్తుల జప్తు చర్యలు కఠినంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# తెలుగు దేశం పార్టి 44 వ ఆవిర్భావ వేడుకలు.




**బేతంచెర్ల మార్చి 29 ( నందిపత్రిక ).** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, బేతంచెర్ల పట్టణంలోని పాత బస్ స్టాండ్ కూడలిలో, తెలుగు దేశం పార్టీ మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కదలి వచ్చి, తెలుగు దేశం పార్టి జెండాను ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అలాగే మండలం లోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో రంగాపురం సెంటర్లో కచేరీ దగ్గర టిడిపి నాయకులు, కార్య కర్తలతో,గ్రామ ప్రజలతో కలిసి టిడిపి జెండావిష్కరణ చేశారు. అంబాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో,అలాగే పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో బేతంచెర్ల పట్టణ టిడిపి అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మిఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో, పట్టణంలోని వివిధ కాలనీల సెంటర్లలో టిడిపి 44 వ ఆవిర్భావ దినోత్సను పురస్కరించుకొని జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ,తెలుగు దేశం పార్టి పేద,బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు పుట్టిందని,పేద ప్రజల సేవే పరమావధిగా ఉద్భవించిందని అన్నారు. నిరంతరం పేదల బాగు కోసం పాటు పడుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటరత్న, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగు జాతి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత ఎన్టీఆర్ అని, ఆయనను స్మరించుకున్నారు. జై ఎన్టీఆర్, జై తెలుగు దేశం, జై చంద్ర బాబు అంటూ నినదించారు.

# యర్రగుంట్ల లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**శిరివెళ్ల (నంది పత్రిక): –**సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ కమతం జయరామి రెడ్డి ఆధ్వర్యంలో 44 వ టీడీపి ఆవిర్భావ ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ ప్రస్థానం గురించి ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారక రామారావు 1982, మార్చి 29న ప్రారంభించారని ఎంపీటీసీ జయరామిరెడ్డి తెలిపారు.. ఉమ్మడి రాష్ట్రాన్ని ఏకపక్షముగా పాలిస్తున్న కాంగ్రెసు పార్టీకి ప్రత్యమ్నాయముగా ఒక ప్రాంతీయ పార్టీ ఉండాలనే ఆశయముతో ఎన్టీఆర్ స్థాపించారని అన్నారు. తెలుగు ప్రజలకు, తెలుగు జాతి ఆత్మగౌరవ పునరుద్ధరణకే తన జీవితము అంకితమని ప్రతినబూని టిడిపి పాలన రామరాజ్యాన్ని తలపించినట్లు కమతం జయరాం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ చైర్మన్ తపసి శ్రీరాములు, శీలం లక్ష్మి ప్రసాద్, శీలం రామ్మోహన్, డాక్టర్ మద్దిలేటి, డీలర్ జమల్ భాష, డీలర్ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా హయాంలోనే సంక్షేమ , అభివృద్ధి

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

## మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి




**మంత్రాలయం , న్యూస్ :–** తెదేపా హయంలోనే రాష్ట్రం సంక్షేమ , అభివృద్ధి దిశగా పనిచేస్తోందని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని రివారిన్ వసతి గృహంలో కూటమి నాయకులు ఏర్పాటు చేసిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు దివంగత స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి , టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి తో కలిసి టీడీపీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి ధ్యేయంగా ఎన్టీఆర్ పార్టీ ని స్థాపించారని కొనియాడారు.రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని 2029లో కూటమి తరపున యువగళం సృష్టికర్త నవ సమాజానికి నారా లోకేష్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న 11 మందిని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , మండల కార్యదర్శి కమ్మసాలి నరసింహులు , ఎంపిటిసి బోయ వెంకటేష్ , మంచాల సొసైటీ డైరెక్టర్లు , డిసి తిమ్మప్ప , చాపల నాగేష్ , కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న , మాజీ సర్పంచ్ చావిడి వెంకటేష్ , మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య , క్లస్టర్ ఇన్చార్జ్ పవన్ కుమార్ , సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి , మద్రి శివ ,రాఘవేంద్ర , నాలుగు మండ లాల అధ్యక్షులు ముఖ్య నాయకులు గ్రామ అధ్యక్షులు క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు




# గ్రామాల్లో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంత్రాలయం , న్యూస్ :–** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహళ్ళి , కల్లుదేవకుంట , చిలకలడోణ , రచ్చుమర్రి , మాలపల్లి , వగరూర్ ,సూగురు , బూదురు , తిమ్మాపూరం గ్రామాల్లో టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం తెదేపా44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మంత్రాలయం లో టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , మండల కార్యదర్శి కమ్మసాలి నరసింహ , చెట్నెహళ్ళి గ్రామంలో మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ , మాలపల్లి లో మాజీ సర్పంచ్ చావిడి వెంకటేష్ , మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య , కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న , ఎల్లెల్సీ వైస్ చైర్మన్ మాలపల్లి చంద్ర , సూగురు లో ఎల్ఎల్ సీ డిసి 5 చైర్మన్ బోయ నరసింహులు , రజాక్ , ఇస్రాయిల్ , వగరూర్ లో టీడీపీ యువ నాయకులు బోయ పవన్ కుమార్ , లింగప్ప , కల్లుదేవకుంట లో బావిగడ్డ రాఘన్న , సుంకేశ్వరి లో రంగన్న , రచ్చుమర్రి లో పోలి వీరేష్ , పోలి శివ టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండా ను ఎరగవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం తెలుగుదేశం పార్టీ ని ఎన్టీఆర్ స్థాపించారన్నారు. అదేబాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల కోసం అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళలకు సమాన హక్కులు వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, , ఎంపీటీసీ వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ డీసీ తిమప్ప, చైర్మన్ నరసింహులు, రఘు, శివ, సిద్దు, రాజు, రవి, విరభద్ర, తదితరులు పాల్గొన్నారు.



# జనాభా లెక్కలతో అభివృద్ధి ప్రణాళికలకు బలం

### డిజిటల్ విధానంలో జనగణనడ సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు శ్రీకారం

### 2027 సెన్సస్‌కు సన్నద్ధండ నంద్యాలలో శిక్షణ కార్యక్రమం ముగింపు

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మార్చి 29(నంది పత్రిక):-** జనాభా గణన (సెన్సస్) దేశాభివృద్ధికి కీలకమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జనగణన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి, కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి జనాభా గణన ఎంతో అవసరమని తెలిపారు. జిల్లాలో సుమారు 6 లక్షల కుటుంబాలు, 20 లక్షల జనాభా ఉన్నట్లు అంచనా ఉందని చెప్పారు. జనగణనలో వయస్సు ఆధారంగా జనాభా విభజన, యువత సంఖ్య వంటి ముఖ్యమైన వివరాలు సేకరించబడతాయని వివరించారు. ఈ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా, జాయింట్ కలెక్టర్ అడిషనల్ సెన్సస్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని, తహసీల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్లు ఛార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తారని తెలిపారు. శిక్షకులను వారి అనుభవం, బోధనా నైపుణ్యాలు మరియు గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తగా ఎంపిక చేసినట్లు చెప్పారు. 2027 జనగణన ప్రక్రియ 2025 ఫిబ్రవరి నుండి దేశవ్యాప్తంగా ప్రారంభమై 15 నుండి 20 రోజుల పాటు కొనసాగనుందని తెలిపారు. ముందుగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ నిర్వహించి, ప్రతి గృహానికి ప్రత్యేక సెన్సస్ హౌస్ నెంబర్లు కేటాయిస్తారని చెప్పారు. జనగణన కోసం మొత్తం ప్రాంతాన్ని బ్లాకులుగా విభజిస్తారని, ప్రతి బ్లాక్‌లో సుమారు 200 ఇళ్లు, 700 నుంచి 800 మంది జనాభా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తారని వివరించారు. భౌగోళిక పరిస్థితుల ఆధారంగా ఈ పరిమాణంలో మార్పులు ఉండవచ్చని, ముఖ్యంగా చెంచు గూడెంల వంటి ప్రాంతాల్లో ఇళ్ల మధ్య దూరం ఎక్కువగా ఉన్నప్పటికీ ఒకే బ్లాక్‌గా పరిగణించాల్సి వస్తుందని చెప్పారు. హౌస్ లిస్టింగ్ అనంతరం ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈసారి మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుండైనా తమ గృహ వివరాలను జియో ట్యాగ్ చేసి నమోదు చేయవచ్చని, అనంతరం ఫీల్డ్ అధికారులు వాటిని ధృవీకరిస్తారని వివరించారు. ఇప్పటి వరకు పేపర్ ఆధారిత విధానంలో నిర్వహించిన జనగణనను ఇకపై పూర్తిగా డిజిటల్ విధానంలో సాఫ్ట్‌వేర్ మరియు మొబైల్ యాప్‌ల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 78 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో, 22 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని చెప్పారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా 42 శాతం, సేవారంగం 39 శాతం, పారిశ్రామిక రంగం 19 శాతం ఉందని వివరించారు. జనగణన ప్రక్రియలో మానవ వనరుల పాత్ర అత్యంత కీలకమని, గణన నిర్వహించే సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించడం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ రాము నాయక్, మాస్టర్ ట్రైనర్లు విష్ణు, మాధురి, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.




## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి ప్రశిక్షణ తరగతులు.

### భారతీయ జనతా పార్టీ.- బేతంచెర్ల.



**బేతంచెర్ల మార్చి 29 ( నందిపత్రిక).** ఆదివారం 29 2026, ఉదయం 9:30 గంటల నుండిబేతంచెర్ల పట్టణంలో గల జ్ఞాన సరస్వతి జూనియర్ కాలేజ్ నందు ఆదివారం ఉదయం 9--30 గంటల నుండి ఈ ప్రశిక్షణ కార్యక్రమం బేతంచెర్ల మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మరియు ప్రశిక్షణ కన్వీనర్ గాజుల రమేష్ బాబు, మోహన్ రావు, రవి శంకర్ నాయుడు హరి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు పాల్గొని, కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి వివరించారు. బిజెపి పార్టీ అభివృద్ధికి బేతంచెర్ల మండలం తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఒంటెద్దు కిరణ్, శివకృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, ప్రశిక్షణ వక్తలు డాక్టర్ మురళీధర్,బీజేవైఎం కొట్టి మల్లికార్జున, వీరేష్ బాబు, బేతంచర్ల మండల కమిటీ మరియు టౌన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రశిక్షణలో బూతు స్థాయి నుంచి కార్యకర్తల నిర్మాణం, సోషల్ మీడియా ప్రభావం వివిధ పార్టీ సంస్థాగత విషయాల గురించి కార్యకర్తలకు వివరించి ప్రశిక్షణ జయప్రదం చేశారు.

## టి.డి. పి 44వ ఆవిర్భావ దినోత్సవం: పోరుమామిళ్ల కార్యకర్తల ఉత్సాహం

**పోరుమామిళ్ల, మార్చి 29 (నంది పత్రిక):**పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని అంబేద్కర్ సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఎగరవేత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ, కలవకూరి శివకుమార్, గురప్పస్వామి గుడి చైర్మన్ మల్లికార్జునరెడ్డి, రావూరి నాగభూషణం, కలవకూరి పాపయ్య, చెరుకూరి కేశవ, నాయకులు నాయబ్, నాగేంద్ర, మురళి, సుధాకర్, సురేష్, కిరణ్, బద్రి, ఏసురత్నం సహా విభిన్న నేతలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ద్వారా పార్టీ సార్థకత, కార్యకర్తల ఉత్సాహం మరియు ప్రజల మధ్య పార్టీ గౌరవాన్ని ప్రదర్శించడమే ప్రధాన ఉద్దేశంగా ఉంది.



# అమరావతి పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారు...

### మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

**మంత్రాలయం, న్యూస్ :** అమరావతి పేరుతో రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మభ్యపెడుతుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక అమరావతి రాజధాని పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. మేం ఇప్పటికీ చెబుతున్నది ఒక్కటే అధికారంలో మీరు ఉన్నారు. మిమ్మల్ని అడ్డుకునే వారు ఎవరూ లేరు, ఎలాంటి అడ్డంకులు లేవు. కానీ మీరు చెబుతున్న పనులు మాత్రం కనిపించడం లేదు. పని చేయకుండా, అప్పులు తీసుకుని, అవినీతి చేసుకుని, ప్రజల డబ్బు దోచుకుని, ప్రశ్నిస్తే దాన్ని మళ్లించేందుకు బురదజల్లడం మీ పాలన యొక్క అసలు స్వరూపం. డైవర్షన్‌లో భాగంగానే అసెంబ్లీలో తీర్మానం పేరిట డ్రామా. రెండోవిడత పూలింగ్ చేసిన డ్రామా ఇది. ఇప్పుడు అధికారంలో ఉన్నది చంద్రబాబు. పైగా 2028లోపు రాజధాని పూర్తిచేస్తామని చెబుతున్నారు. మరి అదే సమయంలో “ఎవరైనా మార్చేస్తారు” అనే ప్రచారం ఎందుకు చేస్తున్నారు? ఇది మీకే మీపై నమ్మకం లేదనే సంకేతం. మీరు కట్టలేరని మీరే అంగీకరిస్తున్నట్టే. అసెంబ్లీ తీర్మానాలు చేసి డ్రామాలు చేయడం ఎందుకు? కౌన్సిల్‌ను పక్కన పెట్టడం ఎందుకు? అవినీతి బయటపడుతుందనే భయమే కారణంతోనే కదా. రైతుల సమస్యలు పక్కదారి పట్టించే ప్రయత్నం అమరావతి పేరిట ప్రజలను మభ్యపెట్టడం జరుగుతోంది. భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి దారుణం. ప్లాట్ల డెవలప్‌మెంట్ లేదు, రోడ్లు లేవు, కొన్ని ప్లాట్లు చెరువుల్లో ఉన్నాయి. తమ ప్లాట్ ఎక్కడుందో తెలియని రైతులు కూడా ఉన్నారు. కుటుంబ అవసరాలు తీర్చుకోలేక, పిల్లల పెళ్లిళ్లు చేయలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మిమ్మల్ని ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరని, రెండో విడత పూలింగ్‌కోసం ఎత్తుగడలో భాగంగా ఈతీర్మానం డ్రామా ఆడారన్నారు. తీర్మానం అవసరం ఎందుకు వచ్చింది?అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎవరు అడ్డుపడ్డారు? ఎవరు వ్యతిరేకించారు? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఇది ప్రజలను మభ్యపెట్టే రాజకీయ డ్రామా మాత్రమే.ఖర్చుల భారీ అంచనాలుమొదటి దశలోనే 50,000 ఎకరాలు తీసుకున్నారు. ఒక్కో ఎకరా అభివృద్ధికి రూ.2 కోట్లు అంటే రూ.1 లక్ష కోట్లు అవసరం. రెండో దశలో మరో 20,500 ఎకరాలకు రూ.4050 వేల కోట్లు. మరో 25,000 ఎకరాలకు రూ.50 వేల కోట్లు. మొత్తం ఖర్చు భారీగా పెరుగుతోంది. రాష్ట్రానికి ఇంత భారం భరించే శక్తి ఉందా?మొత్తంగా కనీస సదుపాయాలకే రూ.2 లక్షల కోట్లు అవసరం. ఇంకా అదనంగా మాస్టర్ ప్లాన్ పేరిట మరింత భూములు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే ఇది సాధ్యమా అనే ప్రశ్న సహజంగా వస్తుంది. పనులు చేయకుండా డిజైన్‌ల పేరుతో ఖర్చులు2014-19లో రూ.5,000 కోట్లే ఖర్చు చేశారు. ఇప్పుడు కూడా పెద్దగా పనులు కనిపించడం లేదు. కొత్త భవనాలు కట్టకుండా, డిజైన్‌ల పేరుతో రూ.400 కోట్లు ఖర్చు చేస్తున్నారు. పాత టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలవడం అనుమానాస్పదం. ఏడేళ్లలో చంద్రబాబు చేసింది ఏమీ లేదు. కొత్తగా ఒక్క పర్మినెంట్ బిల్డింగ్ కూడా కట్టలేదు. టెండర్లలో గూడు పుఠాణి టెండర్లు కొద్దిమంది కంపెనీలకే ఇవ్వడం, 4% ఎక్సెస్‌తో పనులు ఇవ్వడం అనేది అవినీతి పరాకాష్ట. స్క్వేర్ ఫీట్‌కు రూ.11,000 ఖర్చు అంటే చివరికి ఎంత అవుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు.“సెల్ఫ్ ఫైనాన్స్” అన్నది అబద్ధమా? అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని చెబుతున్నారు. అయితే ఎందుకు రూ.47,000 కోట్ల అప్పులు తీసుకున్నారు? ఎందుకు ప్రభుత్వ గ్యారంటీలు? భూములు అమ్మి డబ్బు తెస్తామని చెప్పిన వారు ఇప్పటివరకు ఎంత సంపాదించారు? తెచ్చిన అప్పులను ఎవరు తీరుస్తారు? ఏడేళ్లలో ఇప్పటివరకూ ఒక్కపైసా కూడా రాబడిలేదు. మరి ఈ భారం ఎవరిమీద వస్తారని మీడియా ద్వారా నీలదీశారు.



## జల్సాలకు అలవాటుపడి పలు దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్టు..

### 42 తులాల బంగారు ఆభరణాలు స్వాదినం.

**నంద్యాల క్రైం, మార్చి29(నంది పత్రిక):-** జల్సాలకు అలవాటుపడి జిల్లాలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడిన ముద్దాయిని పోలీసులు అరెస్టు చేసి అతని నుండి 42 తులాల బంగారు ఆభరణాలు స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ తెలిపారు. ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ పలు విషయాలను వెల్లడించారు. గేద్దలహళ్లి వినాయక నగర్ నాగవార బెంగళూరు నార్త్ కు చెందిన సోహెల్ ఖాన్ ఏజాహిర్ ఖాన్ అనే 38 సంవత్సరాల యువకుడు జల్సాలకు అలవాటుపడి తన అవసరాల కోసం గత సంవత్సరం 2025 లో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్, నంద్యాల పట్టణం 1 టౌన్ పోలీస్ స్టేషన్ల పరిదిలో పగటి పూట కన్నపు దొంగతనాలకు పాల్పడి సుమారు 42 లక్షలు విలువగల 42 తులాల బంగారు ఆభరణాలను దొంగతనం చేయడం జరిగిందన్నారు.వచ్చిన సొమ్మును వెలుగోడు దగ్గర ఎస్ ఆర్ బి సి కెనాల్ వద్ద దాచిపెట్టాడని తెలిపారు. ఇతనిపై గతంలో కుప్పం, పెనుగొండ, కర్ణాటక రాష్ట్రాల్లో ని పెన్షన్ మొహోళ్లు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులున్నాయన్నారు. ఈ కేసులో జైలు కు పోయి వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.ఇతను ఆత్మకూర్, నంద్యాల కేసులలో ముద్దాయి అయినప్పటికీ చాలా రోజుల నుండి పోలీసులకు దొరుకాకుండా తప్పించుకొని తిరుగుతూ పలు నేరాలకు పాల్పడుతున్నాడని ఎస్పీ వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గాలింపు చర్యలు చేపట్టి ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. దొంగతనం కేసులో ముద్దాయిని కనుగొని అరెస్టు చేయడంలో కృషి చేసిన ఆత్మకూర్ సబ్ డివిజన్ డి ఎస్పీ ఆర్. రామాంజు నాయక్ ను, ఇన్స్పెక్టర్ ఓ మహేశ్వర్ రెడ్డిని సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ను ఆత్మకూర్ ఎస్ ఐ డి వి నారాయణ ను పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ అభినందించారు.






## సిరివెళ్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిరివెళ్లలోని టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గౌరవనీయులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండలానికి చెందిన టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి యామగురప్ప, నాగుల చెరువు ప్రెసిడెంట్ సూరా రామ, టిడిపి స్టేట్ వారియర్ సభ్యులు ఉల్లి వెంకటసుబ్బయ్య, బీసీ ఫిదా హుస్సేన్, బాలచంద్రుడు తదితర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, స్థాపకుడు నందమూరి తారక రామారావు గారు ప్రజాస్వామ్యానికి కొత్త దిశను చూపిన మహానేత అని కొనియాడారు. స్వల్ప కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని సంపాదించి అధికారంలోకి వచ్చిన చరిత్రాత్మక పార్టీగా టిడిపి నిలిచిందని గుర్తుచేశారు. అదేవిధంగా, అన్నార్తుల ఆకలి తీర్చేందుకు, పేదల కన్నీళ్లు తుడిచేందుకు, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేసిన పార్టీగా టిడిపి నిలిచిందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలను సమానంగా ఆదరిస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ అన్న తేడా లేకుండా ప్రతి వర్గానికి సంక్షేమం అందించిన పార్టీగా టిడిపి ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు. కులవృత్తులను, సంప్రదాయాలను గౌరవిస్తూ సామాజిక సమతౌల్యాన్ని కాపాడిన పార్టీగా కూడా టిడిపి నిలిచిందని పేర్కొన్నారు. ఇక సిరివెళ్ల మండలంలో పార్టీకి విశేషమైన ఆదరణ ఉందని, భూమా కుటుంబం నాయకత్వంలో పార్టీ ప్రతిష్ట మరింతగా పెరుగుతూ ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటోందని తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే సిరివెళ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అనేక గ్రామాల్లో విస్తృత స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ముఖ్యంగా రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చినట్టు గుర్తుచేశారు. గతంలో మంత్రిగా పనిచేసిన భూమా అఖిలప్రియ గారు తన పదవీకాలంలో ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా కూడా ఆమె ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ సిరివెళ్ల మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో మరింత మార్పు తీసుకురావాలని సంకల్పంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలపడేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ సిద్ధాంతాలు ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి పైనే ఉండాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, కార్యకర్తలు పార్టీ పట్ల తమ అంకితభావాన్ని మరోసారి వ్యక్తపరిచారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాపితం చేసిన టిడిపి :-

### సొసైటీ చైర్మన్ కొండమడుగుల



**శిరివెళ్ల (నంది పత్రిక):-** తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు మార్చి 29, 1982న స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో 44 వసంతాలు పూర్తి చేసుకుందని సిరివెళ్ల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో 44వ పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. భారతదేశంలో జాతీయ పార్టీల హావ నడుస్తున్న సమయంలో తెలుగువారి సత్తా ఢిల్లీ నలుమూలల వ్యాపింప చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు. అత్యధిక మంది కార్యకర్తలతో నిలిచిన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని సొసైటీ చైర్మన్ అన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగువారి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ఎన్టీఆర్ గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. పార్టీ స్థాపించిన కొద్ది కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పొందుతూ సంచలన విజయాలు నమోదు చేసుకుని అధికారంలోకి రావడం తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని కీర్తిని చాటి చెప్పిందని అన్నారు. పార్టీపై ప్రజలు ఉంచిన అపారమైన నమ్మకం విశ్వాసం వల్లే బలమైన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ విజయ ప్రధాన నడుస్తున్నదని కొండమడుగుల శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనగా స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

## శిరివెళ్లలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ

**శిరివెళ్ల :(నంది పత్రిక)** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శిరివెళ్ల మండల కేంద్రంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీ 44 వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభసందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి , కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేతనాల సలహా మండలి డైరెక్టర్ , శిరివెళ్ల మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 44 ఏళ్ల క్రితం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పార్టీని స్థాపించి , కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి దేశ రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించారని గుర్తుచేశారు. పేద ప్రజల కోసం కూడు , గుడ్డ , నీడ అనే నినాదంతో రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పాలనను ప్రజల వద్దకు చేర్చిన మహనీయుడు ఆయనేనని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంపై ఎన్టీఆర్ ఉన్న మక్కువను గుర్తుచేస్తూ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు , తాగునీరు అందించి ఈ నేలను సస్యశ్యామలం చేశారని తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు గారు మహిళల కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి , వారిని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా చేశారని ఇది మహిళా సాధికారతలో ప్రపంచానికే ఆదర్శమని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాజధాని లేని ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి ని ఒక మహోన్నత రాజధానిగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు గారు అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. నిన్న అసెంబ్లీలో అమరావతిపై జరిగిన ఏకగ్రీవ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఐటీ మినిస్టర్ నారా లోకేష్ యువగళం యువతలో గొప్ప చైతన్యాన్ని నింపిందని , రాబోయే రోజుల్లో అమరావతిని సింగపూర్‌ను మించిన నగరంగా తీర్చిదిద్ది యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నాయకత్వంలో ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టీడీపీ ముఖ్య నాయకులు సూరా రామ , ఫిదా , బాల చంద్రుడు , మహమ్మద్ హుస్సేన్ , అబ్దుల్ అజీజ్ , లింగమయ్య , సల్లా గోపాల్ కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్యాస్ నిల్వలు ఉన్నాయి.

**వినియోగదారులు సంయమనం పాటించాలి ..**

**గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్**

**నంద్యాల బ్యూరో, మార్చి29(నంది పత్రిక):–** ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లా లో ప్రజల అవసరాలకు సరిపడా వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని, జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని, జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస్ నిల్వలు ఉన్నందున గ్యాస్ వినియోగదారులు ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని, వచ్చే రోజుల్లో గ్యాస్ కొరత ఏర్పడుతుందనే అపోహతో గ్యాస్ వినియోగదారులు అధికంగా అదనపు బుకింగ్స్ చేయడం వలన సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. కావున గ్యాస్ వినియోగదారులు సంయమనం పాటించితే గ్యాస్ బుకింగ్ చేసుకున్న డొమెస్టిక్ గ్యాస్ వినియోగదారులందరికీ వారి ఇంటి వద్దనే సక్రమంగా డోర్ డెలివరి చేయడం జరుగుతోందని తెలిపారు. గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెంది గ్రామాలలో గ్యాస్ సిలిండర్ ఆటో ల వద్ద గుంపులు గుంపులు గా చేరవద్దని, సహకరించాలని జేసీ ప్రజలను కోరారు.ఎవరు కూడా గ్యాస్ సిలిండర్ ఆటోల వద్ద గ్యాస్ సిలిండర్ ల కోసం గుమికుడవద్దని కోరారు.గ్యాస్ సరపరా కోసం అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.

**జిల్లాలో వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు** జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ ఏజెన్సీ వారు వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టరు కె. కార్తీక్ హెచ్చరించారు. జిల్లాలో గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదన్నారు. ఇండెంట్ ప్రకారం ఆయిల్ కంపెనీలు గ్యాస్ సరఫరా చేస్తున్నాయని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్యాస్ సిలిండర్లను నిల్వ చేసినా, బ్లాక్ మార్కెట్ కు తరలించినా తగిన చర్య తీసుకుంటామన్నారు. ఆస్పత్రులు పాటశాలలు. హాస్టల్లు , అంగన్వాడీ కేంద్రాలకు ఆటంకం లేకుండా గ్యాస్ ఇవ్వడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు జారి చేయడం జరిగినది. అదేవిధంగా గ్యాస్ నిల్వలు, వాటి ధరను ప్రతి ఏజెన్సీ తప్పనిసరిగా వినియోగదారులకు బహిరంగంగా ప్రదర్శించాలన్నారు. ఒక సిలిండర్ బుక్ చేసుకున్నాక మరొక సిలిండర్ బుక్ చేసుకోవడానికి పట్టణాలలో 25 రోజులువ్యవధిగాను, గ్రామాలలో 45 రోజులు అవుతుంది. కొన్ని గ్రామాలలో గ్యాస్ సిలిండర్ రాదనే భయంతో సిలిండర్ డెలివరీ బాయ్స్ తో గోడవకు దిగుతున్నారు. దీనితో డోర్ డెలివరీ కి ఇబ్బంది కలుగుతుందని, కావున గ్యాస్ వినియోగదారులు అటువంటి చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను విక్రాయిస్తే సబ్సిడి నిలిపివేత.. కనెక్షన్ రద్దు** ఎవరైనా గ్యాస్ వినియోగదారులు తమకు కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటల్స్, టిఫిన్ సెంటర్లు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు విక్రయించినట్లు తెలిసిన యెడల, వారి సబ్సిడి నిలిపివేయడం గ్యాస్ కనెక్షన్ రద్దు చేయుటకు తగిన చర్యలు తీసుకోబడునని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.కొందరు అపోహాలు సృష్టించి బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్ ను ఎక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నట్లయితే అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు.బ్లాక్ మార్కెట్ వ్యవస్థను నివారించడానికి సిలిండర్ ను బుక్ చేసుకొనేటప్పుడు ఓటీపీ నెంబరు పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగినదని కావున ఈ ఓటీపీ నెంబరును సంబందం లేని బయటి వ్యక్తులతో పంచుకోవద్దని, అదేవిదంగా గ్యాస్ సిలిండర్ ఇంటికి వచినప్పుడు మాత్రమే ఓటీపీ నెంబరును చెప్పవలెనన్నారు.

**కమాండ్ కంట్రోల్ నంబర్ 08514-293903 ఏర్పాటు ..** గ్యాస్ సమస్యల పై కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నంబర్ 08514-293903 కు ఫిర్యాదు చేయవలెనని



తెలిపారు.ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించకుండా జాగ్రత్తలు తీసుకోవలెను. దీనికి విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే సంబందిత డిస్ట్రిబ్యూటర్లపై చర్యలు తీసుకొని, వారి లైసెన్సులను రద్దు చేయుటకు కూడా చర్యలు తీసుకోబడునన్నారు.గ్యాస్ వినియోగదారులు డెలివరీ సమయంలో గ్యాస్ డెలివరీ బాయ్స్ కు బిల్లు మొత్తానికి అదనంగా ఎటువంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు.ఎవరైనా డెలివరి బాయ్స్ వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించినా లేదా బిల్లులో పేర్కొన్న మొత్తానికి మించి డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే సంబందిత పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహాశీల్దారు, సంబంధిత మండల తహాశీల్దారు, జిల్లా పౌరసరఫరాల అధికారి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1967 కమాండ్ కంట్రోల్ నంబర్ 08514-293903 కు ఫిర్యాదు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆ ప్రకటనలో కోరారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్ధానంకు చందా



**బనగానపల్లె మార్చి 29నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు నంద్యాల జిల్లా, నంద్యాల వాస్తవ్యులు కీ.శే జమ్ములమడుగు రాముడు వారి ధర్మపత్ని రాధ మరియు వారి కుమారులు ఆదివారం ఆలయ అభివృద్ధి కొరకు 50,516/- రూ చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి, 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు**



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )** నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ నగర్ నందు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు స్థానిక మంత్రి వర్యులు చీ.వీ.ఎ.ఫరూక్, వారి కుమారులు చీ.వీ.ఎ.ఫిరోజ్,చీ.వీ.ఎ.ఫయాజ్ గారి ఆదేశాల మేరకు మా వార్డు వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు.ఆనాడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు బడుగు బలహీన వర్గాలకోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారు అని ఈనాడు పార్టీ సిద్ధాంతాలను,గౌరవాలను మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు నిలబెడుతున్నారు అని ఆయన అన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి వర్యులు,మా స్థానిక మంత్రి వర్యులు అడుగుజాడలో మేము అందరం నడుచుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామని ఆయన అన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరాఠీ సూరి,తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర,సౌభాగ్యవతి, హిమామ్ హుస్సేన్, నారాయణ, ఉమా కాంతయ్య, మేషక్,షబ్బీర్, లక్ష్మయ్య,ప్రసాద్ రెడ్డి,గౌస్,సురేంద్ర గౌడ్,కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గౌండా ఖలీల్,చందు,మల్లయ్య తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నంద్యాల పురవీధుల్లో కదం తొక్కిన కాషాయ దళం

**- సమాచారం పంచిన సార్వజనికోత్సవం.**





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 29 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా పథ సంచలన కార్యక్రమం నంద్యాల ప్రజలు, అభిమానుల ఆహ్వానం, ఆనందోత్సాహాల పుష్ప వృష్టి మధ్య కాషాయ ధ్వజం ఘోష్ వాయిద్యాల లయబద్ధ సంగీతం తో గర్వంగా కదలుచుండగా వైభవంగా జరిగింది. జిల్లా సంఘ్ చాలక్ శ్రీ చిలుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన వేదిక నలంకరిఃచిన ప్రధాన వక్త ప్రాంత కుటుంబ ప్రభోదన్ ప్రముఖ్ శ్రీ పుట్టా శేషు మాట్లాడతూ వేష భూషణాలతో ఎవరూ భారతీయుడు (హైందవులు) కాలేరు. భారత మాతను పూజించే వారే, గౌరవించే వారే భారతీయులు. మన దేశంలో ఉన్న ఇతర మతాలలోని వారు ఆయా దేశాలనుండి వచ్చిన వారు కాదు, వారి పూర్వీకులు మన మతం నుండి మారిన వారే. ఈరోజు చాలా మంది మన సంఘ్ వైపు చూస్తున్నారు. పరిశీలిస్తున్నారు, ఆహ్వానిస్తున్నారు. కొంతమంది స్వార్థపరులు మాత్రమే తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కొరకు విదేశాల మద్దత్తుతో దేశ ద్రోహాలను పెంచి పోషిస్తున్నారు. వారి కుట్రలను నిర్వీర్యం చేయటానికి శాఖా కార్యక్రమాలను విస్తరించేందుకు మనమంతా సమయ మిచ్చి పనిచేయాలి. సంఘ్ సనాతన ధర్మ పునరుజ్జీవనం కొరకు మాత్రమే ప్రారంభించ బడింది. ఏ మతానికీ వ్యతిరేకం కాదు, ఏ మతానికీ స్వంతం కాదు. దేశ వ్యతిరేకుల కు మాత్రమే వ్యతిరేకం. అందరినీ కలుపుకుని భారతమాత పరం వైభవ స్థానానికి ప్రస్థానం చేద్దాం. విశ్వ గురువైన అఖండ భారతమాత కలసాకరం చేసు కుందాం. భారత్ మాతా కీ జై

## శుభాకార్యాలకు హాజరైన కాటసాని సోదరులు



**బనగానపల్లె మార్చి 29నందిపత్రిక** ఆదివారం బనగానపల్లె నియోజకవర్గంలో జరిగిన పలు శుభ కార్యాలకు కాటసాని సోదరులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి, కాటసాని ప్రసాదరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. మల్కి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి ,గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి బండి బ్రహ్మానందరెడ్డి, అంబటి రవి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు వారి వెంట ఈ శుభకార్యాలలో పాల్గొన్నారు.

## ఈ నెల 30 వ తేదీ పిజిఆర్ఎస్ రద్దు:

**డి ఆర్ ఓ మల్లికార్జున**

**వైయస్సార్ కడపబ్యూరో చీఫ్ మార్చి 29 నంది పత్రిక:** ఏప్రిల్ 1 వ తేదీన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించ నున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన పర్యటన ఏర్పాట్లు లో అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున ఈ నెల 30 వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు,ఈ విషయాన్ని అర్జీదారులందరూ గమనించాలని,తమ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి అర్జీదారులు రావద్దని డిఆర్ఓ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు :పట్టణ సిఐ యుగంధర్..



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 29 నంది పత్రిక** ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో ఆళ్లగడ్డ పట్టణ యువత క్రికెట్ బెట్టింగ్‌ల వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ సి.ఐ. యుగంధర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ క్రికెట్ అనేది ఒక వినోదం మాత్రమేనని,దానిని జూదంగా మార్చుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. బెట్టింగ్‌ల వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తి, అది నేర ప్రవృత్తికి దారితీస్తుందని ఎవరైనా ప్రత్యక్షంగా గానీ, సెల్‌ఫోన్ యాప్‌ల ద్వారా పరోక్షంగా గానీ బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని ఒక్కసారి పోలీస్ రికార్డుల్లో పేరు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌కు ఆటంకం కలుగుతుందని స్పష్టం చేశారు. పట్టణంలోని లాడ్జీలు, హోటళ్లు, నిర్మానుష్య ప్రాంతాలు మరియు ఆన్‌లైన్ వేదికలపై ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనుమానిత వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు సెల్‌ఫోన్లలో ఎక్కువగా ఏం చూస్తున్నారు ఎవరితో మాట్లాడుతున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు నిరంతరం కన్నేసి ఉంచాలని, పిల్లలు అప్పుల పాలు కాకుండా చూసుకోవాలని సూచించారు. పట్టణంలో ఎక్కడైనా బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని సి.ఐ. యుగంధర్ తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 1న జిల్లా కు రాక!

**రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించ నున్న సీఎం..**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**వై ఎస్ ఆర్ కడపబ్యూరో చీఫ్ ,మార్చి 29:నంది పత్రిక** ఒంటిమిట్ట కడప జిల్లా లోని చారిత్రక పుణ్యక్షేత్రం ఒంటి మిట్టలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రజల తరపున స్వామివారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను సమర్పించి, మొక్కులుచెల్లించుకోనున్నారు.

**ఏప్రిల్ 01 న రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప జిల్లా పర్యటన: డాక్టర్ శ్రీధర్ చెరుకూరి** ముఖ్యమంత్రి పర్యటన ప్రణాళిక ప్రకారం బుధవారం (ఏప్రిల్ 1) సాయంత్రం 4:15 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయ సమీపంలో ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో ప్రయాణించి సా. 4:30 గంటలకు టీటీడీ (టీటీడీ ) అతిథి గృహానికి చేరుకుంటారు.స్వామివారి సేవలో సా. 6:05 గంటలకు అతిథి గృహం నుండి బయలుదేరి 6:10 గంటలకు ఆలయానికి చేరుకుంటారు. సా. 6:15 నుండి 6:30 గంటల వరకు శ్రీ కోదండరామస్వామి వారికి ప్రభుత్వం తరపున అధికారికంగా పట్టువస్త్రాలను సమర్పిస్తారు. అనంతరం ఆలయ సమీపంలోని కల్యాణ వేదిక వద్దకు చేరుకుంటారు.వైభవంగా సీతారామ కల్యాణంరాత్రి 6:45 గంటల నుండి 8:30 గంటల వరకు అత్యంత వేడుకగా జరిగే శ్రీ సీతారామ కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.ఈ సందర్భంగా స్వామివారికి ముత్యాలు మరియు తలంబ్రాలను అందజేస్తారు.కల్యాణ వేడుక అనంతరం రాత్రి 8:40 గంటలకు టీటీడీ అతిథి గృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. గురువారం (ఏప్రిల్ 2) ఉదయం 8:40 గంటలకు ముఖ్యమంత్రి ఒంటిమిట్ట నుండి హెలికాప్టర్ ద్వారా తన తదుపరి పర్యటనకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లోతెలిపారు.

## ప్రశుద్ధ పేతురు-పరిశుద్ధ పౌలు దేవాలయం వద్ద ఘనంగా మ్రాను కొమ్ముల ఆదివారపు వేడుకలు



**కలసపాడు, మార్చి 29 (నంది పత్రిక):** మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ప్రశుద్ధ పేతురు-పరిశుద్ధ పౌలు దేవాలయం లో ఘనంగా మ్రాను కొమ్ముల ఆదివారపు వేడుకలు నిర్వహించబడ్డాయి.ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్ ఈ సందర్భంగా గుడ్ ఫ్రైడేకు ముందున్న ఆదివారం మ్రాను కొమ్ముల ఆదివారమని వివరించారు. యేసు ప్రభువు యెరూషలేములో విజయోత్సవంతో ప్రవేశించిన దినం కావున, శిష్యులను "బేత్పగే" గ్రామానికి పంపి గాడిద కట్లు తెరిచి రానిచ్చిన కథను చెప్పారు. జనులు తమ వస్త్రాలు నేలపై పరచి, ఖర్జూర మట్టల కొమ్మలు చేతబూని హోసన్న హోసన్నా అంటూ యేసును స్వాగతించారు. ఈ వేడుకలో చర్చిలో భక్తులు, గురువులు మట్టలు పట్టుకొని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ప్రెస్బిటర్లు రెవరెండ్ సింగమాల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్ సంయుక్తంగా భక్తులకు ప్రత్యేక ప్రార్థనలు అందించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు కిషోర్, సైమన్, రత్నరాజు, కమలాకర్, ప్రసన్న, మేరీ ప్రసన్న, కీర్తి కావేరి, మేరమ్మ, వసంత కుమారి, యేసుదాస్, డేవిడ్, దయామూర్తి, సాల్మన్, జాకబ్, రవి క్రీస్తుదారి, స్టీఫెన్, సంగీతరావు, కారు ప్రవీణ్, సుధానంద్, సునీల్, ప్రభుకుమార్, లూక్, వినీల, విజయ జ్యోతి, నిర్మల దయానిధి, గీతారూత్, స్వరూప, సలోమి, జెసింత, నాగరాణి, రత్న సుభాషిణి, సునీత, సంధ్య రాణి, సంఘ సభ్యులు, స్త్రీల మైత్రి సభ్యులు, రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్ యూత్ మరియు వివిధ ప్రాంతాల విశ్వాసులు పాల్గొన్నారు. ఈ వేడుక ద్వారా యేసుప్రభువుని గౌరవించడం, ప్రజలలో విశ్వాసం మరియు సంప్రదాయాల ఉత్సాహాన్ని ప్రదర్శించడం జరిగింది.

## ఆకట్టుకున్న బండలాగుడు పోటీలను ప్రారంభించిన. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య





**జూపాడుబంగ్లా మార్చి29 (నంది పత్రిక)** మండల పరిధిలోని తుడుచర్ల గ్రామంలో శ్రీరామనవమి పండగ సందర్భంగా ఆదివారం తుడిచర్ల గ్రామం నందు న్యూ కేటగిరి సైజు గల వృషబాల బండలాగుడుపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వ్యవసాయం అంటే గుర్తుకు వచ్చేది ఎడ్ల అని ఇప్పుడు ఎడ్ల పెంపకము తగ్గుతున్న రోజుల్లో మరలా వాటిని గుర్తు చేసేలా ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రైతులకు గుర్తు చేసేలా సంతోషకరమైన వాతావరణంలో ప్రజలు పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. చూడడానికి చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ పోటీలను తిలకించేందుకు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బండలాగుడు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు తుడిచెర్ల గ్రామంలో స్థానిక నాయకుల దాతల సహకారంతో అనేక సంవత్సరాలుగా ఈ బండలాగుడు పోటీలను ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, నల్లబోతుల రాముడు, దొడ్డ సుధాకర్ చౌదరి, గిరీశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, రవి కుమార్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, పాలమద్రి నారాయణ, గ్రామ మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వివిధ వాహనముల వేలముపాట

**ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్**

**కర్నూలు నంది పత్రిక...** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వివిధ వాహనముల వేలము ప్రక్రియ ఏప్రిల్ 1వ తేదీ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయంలో జరుగుతుంది. కావున వేలంపాటలో పాల్గొనదలచిన వారు 1వ తేదీ ఉదయం 9 గంటలకు రావలసిందిగా తెలియజేయడమైనది.

# వెలుగోడులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెలుగోడు, మార్చి 29 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణ స్థానిక పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పండుగ వాతావరణంలో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండాను మాజీ ఎంపీపీ ఎల్ల కృష్ణుడు ఆవిష్కరించారు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎంపిటిసి డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, 44 ఏళ్ల క్రితం నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. పేదల కోసం "కూడు, గుడ్డ, నీడ" అనే లక్ష్యంతో రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదేనని కొనియాడారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పాలనను ప్రజలకు చేరువ చేసిన మహనీయుడిగా ఎన్టీఆర్‌ను అభివర్ణించారు. రాయలసీమ అభివృద్ధిపై ఆయన చూపిన ప్రత్యేక దృష్టిని గుర్తుచేస్తూ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా ఈ సాగునీరు, తాగునీరు అందించి నేలను సస్యశ్యామలం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిని స్వయం సమృద్ధి దిశగా నడిపించారని, ఇది మహిళా సాధికారతలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. నారా లోకేష్ చేసిన యువగళం యువత కార్యక్రమంలో చైతన్యం నింపిందని, రాబోయే రోజుల్లో అమరావతిని సింగపూర్‌కు సమానంగా అభివృద్ధి చేసి యువతకు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల నాగేశ్వర్ రెడ్డి, మండ్ల శంకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎంఏ కలాం, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, మైనార్టీ నాయకుడు హిదాయత్ అలీ ఖాన్, సంజీవరాయ ప్రసాద్, బలుసా రాము, తాళ్లూరి నాగరాజు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# భారతీయ మహిళలకు ఎవరు సాటిరారన్న మనదేశ ప్రధాని....

### బీజేపీ జిల్లా ఎస్సి మోర్చాఅధ్యక్షులు



మన దేశ సంప్రదాయానికి మన భారతీయ మహిళలు నిలువెత్తు నిదర్శనమని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్నారని బీజేపీ నంద్యాల జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు తప్పేట ప్రసాద్ తెలిపారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేసు సూచన మేరకు ఆదివారం బనగానపల్లె టౌన్ ఎస్సీ హాస్టల్ నందు దేశ ప్రధాని స్వయంగా మాట్లాడే మనకి బాత్ మనసులో మాట కార్యక్రమం విక్షించారు. కార్యక్రమం లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తప్పెట ప్రసాద్ మాట్లాడుతూ! స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మహిళా విద్యార్థుల గురించి మనకి బాత్ ప్రోగ్రాంలో మన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ! భారతదేశంలో విజ్ఞానం పరిపూర్ణంగా అత్యున్నతమైనటువంటి స్థానంలో ఉండాలని మహిళలు రాజ్యాంగం పట్ల భావితరాల పట్ల ఆలోచన కలిగి ఉండాలని మహిళలకు సమానత్వం స్వేచ్ఛ భావం స్వాతంత్ర హక్కు కలిగి ఉండాలని మన భారతదేశ ప్రధానమంత్రి అన్నారు. ఏ దేశంలో లేని విధంగా మన భారతదేశంలో స్త్రాంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తున్నటువంటి మహిళలు ఇవాళ ఎవరైనా ఉన్నారంటే అది కేవలం భారతదేశం మహిళలకే సాధ్యపడుతుందని ఆయన కొనియాడారు! తప్పేట. ప్రసాద్ గారు. మాట్లాడుతూ! ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని 59 సంవత్సరాలు పరిపాలించిన మహిళల పట్ల ఏనాడు గౌరవించిన పాపాన పోలేదని, కనీసం వారికున్నటువంటి యొక్క సమాజంలో ఉన్నటువంటి గౌరవాన్ని కూడా ఇచ్చిన పాపాన పోలేదు నంద్యాల జిల్లా ఎస్సీ మోర్చా తప్పేట. ప్రసాద్ గారు అన్నారు. మహిళా పట్ల చిత్తశుద్ధి ఎందరో మహిళలు విజ్ఞానము కలిగిన వారిని కూడా గౌరవించే పాపాన పోలేదు భారత రాజ్యాంగంలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఆ రిజర్వేషన్లు కూడా గుర్తింప చేయకుండా వారి యొక్క నియంత పాలన చేయడం జరిగింది, ఇవాళ ప్రపంచ దేశాల్లో నరేంద్ర మోడీ గారి సాధ్యంలో మహిళలకు ప్రపంచంలో అత్యంత వంటి స్థానం కల్పించినటువంటి గొప్ప వ్యక్తి ఇవాళ ఎవరు ఉన్నారంటే భారతదేశంలో ఒక నరేంద్ర మోడీ గారిని ఆయన కొనియాడారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశంలోకి చొరబడి అన్యం పుణ్యం ఎర్రా గని వ్యక్తులును చంపి దుర్మార్గానికి పాల్పడినటువంటి సందర్భం మనం చూశాం, అయితే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు సింధూర్ ఆపరేషన్ మహిళ శక్తితో పాకిస్తాన్లో ఉన్నటువంటి ఉగ్రవాదనీ మట్టి కనిపించిన అది మన మోడీ గారికి సాధ్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 59 సంవత్సరాలు పరిపాలించిన మనదేశంలో ఏఐ యూనివర్సిటీతెచ్చిన పాపాన పోలేదు మన దేశంలో టెక్నాలజీ టెక్నాలజీని పెంపొందించాలని ఆలోచన లేనిటు వంటి పరిపాలన కొనసాగించినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. ఇవాళ మన భారత దేశంలో నరేంద్ర మోడీ గారు ఏఐ యూనివర్సిటీ కాలేజీలు 70 తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ గారికే దక్కుతుంది. ప్రపంచ దేశాల కంటే భారతదేశం టెక్నాలజీ రంగంలో ఎన్నో అద్భుతాలను సృష్టించబోతుందని ఆయన కొనియాడారు, భావితరాలకు స్ఫూర్తిగా నిలబడాల అవసరం ఎంతైనా ఉంది, రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ కీలకంగా మారుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకట చలపతి సప్లయర్ రమణ ఎస్సీ హాస్టల్ వార్డెన్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టిడిపి ధ్యేయం.

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య
### స్వర్గీయ నందమూరి తారకరామారావు గారిని స్ఫూర్తిగా తీసుకుందాం
### రూ.2 కిలో బియ్యం పథకం తెచ్చిన ఘనత తెలుగుదేశం దే

**నందికొట్కూరు మార్చి 29 (నంది పత్రిక )** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా టిడిపి పార్టీ ఆవిర్భవమని,అందులో భాగమే నందికొట్కూరు లో ఒక సామాన్య కార్యకర్తను ఎమ్మెల్యే ను చేసింది తెలుగుదేశం పార్టీ అని, నా గెలుపుకు కృషి చేసిన ప్రతి కుటుంబానికి విధేయుడిగా పని చేస్తానని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నందికొట్కూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుకు పార్టీ జెండాను ఎమ్మెల్యే జయసూర్య ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవం కోసం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే పార్టీ అధికారంలోకి రావడం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.2 కే కిలో బియ్యం పథకం తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ దివంగత సీఎం ఎన్టీఆర్ గుర్తొస్తారాన్నారు. 1983లో నాటి ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రవేశపెట్టారని టీడీపీ ప్రభుత్వంలో ఈ పథకం నిరుపేదలకు చౌకగా బియ్యం అందించే ఉద్దేశ్యంతో ప్రారంభించబడిందన్నారు. నేడు పార్టీని నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కట్టుబాట్లు, సరైన నాయకుడు, పార్టీ కోసం శ్రమించి పని చేసే విధేయులకు మాత్రమే పార్టీ పదవులు ఇస్తున్నారన్నారు. కార్యకర్తలకు కొండంత అండ తెలుగుదేశం పార్టీ జెండా అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో 20 ఏళ్ళ తరువాత పసుపు జెండాను ఎగరవేశామని, అది కూడా మీలో తిరిగే ఒక సామాన్య కార్యకర్తకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించి గెలిపించిన ఘనత మా మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకట రెడ్డి లకే దక్కుతుందన్నారు.నా గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్క కుటుంబానికి విధేయుడిగా పని చేస్తానన్నారు. ఒక ఎమ్మెల్యే గా కాదని మీ కుటుంబ సభ్యుడిగా మీలో ఒకడిగా వచ్చి పని చేస్తానన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచారన్నారు. మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎన్నికల్లో హామీ ప్రకారం ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నారని, పాఠశాలలకు ఎంత మంది విద్యార్థులు వెళ్తే వారందరికీ మంత్రి లోకేష్ తల్లికి వందనం పథకం ద్వారా నగదు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారని పేర్కొన్నారు. రైతన్నలకు అండగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం అండగా ఉందన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజి కాలువలు, అభివృద్ధి, సంక్షేమం వైపు ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్త కు అండగా ఉందని, కార్యకర్తలకు ఇన్సూరెన్స్ కూడా ఇస్తుందన్నారు. ప్రతి కార్యకర్తను పార్టీ అండగా ఉంటుందని ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.పార్టీ కష్టపడి పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తింపు ఇస్తుందని అందుకు నిదర్శనం నేను ఎమ్మెల్యే గా ఉండటమే అని అన్నారు. అనంతరం మొదటి నుండి పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలను ఎమ్మెల్యే గిత్త జయసూర్య దుశ్శాలువ వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, టీడీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్, జమీల్, పలుచాని మహేశ్వర రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, జనార్ధన్ నాయుడు, సింగిల్ విండో చైర్మన్ లు మూర్తు జావలి, శ్రీనివాసులు, వనజ,మీనాక్షి దేవి, ఖాతా రమేష్ రెడ్డి, లింగుస్వామి గౌడ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాజులపల్లెలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**మహానంది, మార్చి 29 (నంది పత్రిక):-** మహానంది మండలం గాజుపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 4వవార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ప్రధాన అర్చకులు నరసింహ బృందం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, గరుడ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ నిర్వహకులు వెంకట నారాయణ రెడ్డి ,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ.. 30వ తేదీ వాస్తు పూజ, శ్రీ మహా సుదర్శన హోమం, 31న శ్రీ శ్రీనివాస దివ్య అనుగ్రహ హోమం, ఎదురు కొల్లు, ఏప్రిల్ 1వ తేదీన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం తిరువీధి సేవ ( గ్రామోత్సవం) 2వ తేదీన చక్రస్నానం, ధ్వజ అవరోహణం శ్రీ పుష్ప యాగంతో ఈ బ్రహ్మోత్సవాలు ముగిస్తాయి అన్నారు.ఈ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయన్నారు. గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు.

# నల్లమల్లలో మంటలను అదుపు చేసిన అటవీ సిబ్బంది



**మహానంది, మార్చి 29 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రం వెనక భాగంలోని శనివారం రాత్రి నల్లమల అడవి ప్రాంతంలోని తాటి మాను తిప్పపై రాసుకున్న అగ్గి రవ్వలు క్రమేనా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న మహానంది డీఆర్వో హైమావతి, ఎఫ్ ఎస్ ఓ కుమార్, ఫారెస్ట్ సిబ్బందితో పాటు,నంద్యాల అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ పరిస్థితిని మహానంది ఇన్చార్జి ఎస్ఐ సుధాకర్ రెడ్డి,మహానంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.





# పశ్చిమ గోదావరి జిల్లా ఆర్టిఇ 12(1)(సి) కింద 1,047 మందికి ఉచిత ప్రవేశాలు

### ఏప్రిల్ 7లోపు అడ్మిషన్ పూర్తి చేయాలి
### సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి శ్యాం సుందర్



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 29,నంది పత్రిక** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అమలవుతున్న విద్య హక్కు చట్టం ఆర్టిఇ 12(1)(సి) ప్రకారం 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత అర్హుల జాబితాను రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ విడుదల చేసినట్లు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తెలిపారు. ఈ జాబితాలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన మొత్తం 1,047 మంది విద్యార్థులు అర్హులుగా ఎంపికయ్యారని తెలిపారు. వీరికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం రిజర్వేషన్ కింద ఉచిత ప్రవేశాలు కల్పించబడుతున్నాయన్నారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు ఆదాయం, కులం, ఆధార్, జనన ధృవపత్రాలు తదితర పత్రాలతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింట్ కాపీని తీసుకుని, తమకు కేటాయించిన పాఠశాలలో ఏప్రిల్ 7, 2026 లోపు సమర్పించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. గడువులోగా పూర్తి చేయని పక్షంలో సీటు రద్దు చేయబడుతుందని తెలిపారు. ఎంపిక స్థితి మరియు పాఠశాల వివరాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. అలాగే సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను సంప్రదించి వివరాలు పొందవచ్చు అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలో జరిగిన ప్రవేశాల వివరాలను ధృవీకరించి, పూర్తి నివేదికను జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏపీసి శ్యాంసుందర్ మాట్లాడుతూ, పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రేపు మార్చి 30 తేదీ సోమవారం పి.జి.ఆర్.ఎస్ రద్దు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 29నంది పత్రిక** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహించవలసిన అత్యవసర కార్యక్రమాల కారణంగా రేపు మార్చి 30 తేదీ సోమవారం గ్రామ, డివిజన్, జిల్లా కేంద్రాలలో నిర్వహించనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలందరూ గమనించాలి అని తెలియజేస్తూ, పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఎవరు జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 29,నంది పత్రిక** ఆటోల్లో ప్రయాణికుల సంఖ్యను పరిమితికి మించి ఎక్కించుకుని సర్వీసు నడపడం వలన ప్రమాదాల ముప్పు ఉంటుందని, పరిమితి ప్యాసింజర్ లతో ఆటోలు నడిపి ప్రమాదాలను నివారించాలని నంద్యాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్ తెలిపారు. ఆదివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్ ఆళ్లగడ్డలో ఆటో లను రోడ్డు పక్కన ఆపి వాటిలో ప్రయాణికుల సంఖ్య, సురక్షిత పరిమితులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఆటోలు ప్రాణాంతకాలుగా మారతా యన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆటోల తనిఖీలు, రోడ్డు భద్రతా క్యాం పైన్లు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ఆటో డ్రైవర్లు కేవలం ఆదాయం కోసం ప్రాణాలతో చెలగాటం ఆడే పద్ధతులను వదిలేయాలని, సామాజిక బాధ్యతతో వ్యవహరించా లన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్స్ లు రద్దు చేస్తామని ఆయన హెచ్చ రించారు.



# స్వర్గీయ ఉమేష్ చంద్ర విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, అంకితభావం పోలీసు శాఖకు తలమానికంగా నిలిచాయి








## జిల్లా కలెక్టర్ సి.నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 29 నంది పత్రిక** భీమవరం పట్టణంలోని వీరమ్మ పార్కు సమీపంలో ఉన్న ఎన్జీవో హోమ్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నందు స్వర్గీయ చదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతి సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వారి సతీమణి, భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డ్వామా పీడీ సిహెచ్ అప్పారావు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి రామ్ కుమార్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, మెప్మా ప్ పిడి జి.హెప్సిబా, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఉమేష్ చంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్యం, అవసరాలు గురించి వివరంగా తెలుసుకున్నారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఆమె, ప్రభుత్వం తరపున అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

అదనంగా, ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించేలా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉమేష్ చంద్ర జ్ఞాపకార్థం ఆశ్రమంలోని నిరాశ్రయ వృద్ధులకు అవసరమైన పలు వస్తువులను పంపిణీ చేశారు. వీటిలో 25 ఇనుప మంచాల మరమ్మత్తులు, పరుపులు, చీరలు, లుంగీలు, దుప్పట్లు, టవల్స్, సబ్బులు, గ్రైండర్, చేతికర్రలు, బీపీ మరియు షుగర్ పరీక్ష కిట్లు, ఆయిల్స్, మందులు, పండ్లు, స్వీట్లు మొదలైనవి ఉన్నాయి. అనంతరం అక్కడ ఉన్న వారందరికీ భోజన ఏర్పాట్లు చేసి, కలెక్టర్ స్వయంగా వడ్డించి సేవాభావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వర్గీయ ఉమేష్ చంద్ర విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో పనిచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన పోలీసు శాఖకు తలమానికంగా నిలిచారని, "జన జాగృతి" పేరుతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు పునాది వేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పోలీస్ యంత్రాంగాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించే సంఘ విద్రోహ శక్తులపై ఆయన తీసుకున్న వినూత్న చర్యలు ఎంతో ప్రశంసనీయం అని అన్నారు. ప్రజా శ్రేయస్సు దిశగా ఆయన చేపట్టిన ప్రయోగాత్మక కార్యక్రమాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని వివరించారు.












# జిల్లాలో మార్చి 30న అట్టహాసంగా టిడ్కో, పీఎంఏవైఎన్టీఆర్ గృహాల పంపిణీ

**లబ్ధిదారులకు 5,056 టిడ్కో గృహాలు, 536 పీఎంఏవై ఎన్టీఆర్ గృహాల అప్పగింత**

**అన్ని నియోజకవర్గాల్లో పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలు**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరంబ్యూరో చీఫ్ : మార్చి 29,నంది పత్రిక** జిల్లాలో నిర్మాణాలు పూర్తిచేసుకున్న గృహాలను లబ్ధిదారులకు మార్చి 30న పండుగ వాతావరణంలో అందజేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మార్చి 30 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, జిల్లా జాయింట్ కలెక్టర్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పేదలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమం కీలక దశకు చేరుకుందని ఆమె పేర్కొన్నారు. టిడ్కో గృహాల కోసం అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు జిల్లాలో పూర్తిచేసిన మొత్తం 5,056 టిడ్కో గృహాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో అందజేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల వారీగా గృహాల వివరాలు ఇలా ఉన్నాయి: భీమవరం 1,920 గృహాలు పాలకొల్లు 2,016 గృహాలు తాడేపల్లిగూడెం 1,120 గృహాలు అలాగే, పీఎంఏవైఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద జిల్లాలో పూర్తిచేసిన 536 గృహాలను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పోదూరు గ్రామంలో ప్రారంభించనున్నారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్థానిక శాసనసభ్యులు, అధికారులు పాల్గొని సామూహిక గృహప్రవేశాలు నిర్వహించి గృహాలను లబ్ధిదారులకు అప్పగిస్తారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమాలు:భీమవరం పట్టణం 7వ వార్డు లెప్రసీ కాలనీలో నిర్మించిన 6 గృహాలను స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా అప్పగింత. పాలకొల్లు 22వ వార్డులో నిర్మించిన 11 గృహాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు సమక్షంలో పంపిణీ. తాడేపల్లిగూడెం కుంచనపల్లి లేఔట్‌లో నిర్మించిన 159 గృహాలను ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అప్పగింత. ఉండి మండలం యండగండి ప్రాంతంలో నిర్మించిన 33 గృహాలను ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు సమక్షంలో పంపిణీ. పెనుమంట్ర మండలం భట్లమగతూరు వద్ద నిర్మించిన 9 గృహాలను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ద్వారా అందజేత. మొగల్తూరు మండలం పాతపాడులో నిర్మించిన 59 గృహాలను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా పంపిణీ. తణుకు మండలం అజ్జరం పుంత లేఔట్‌లో నిర్మించిన 259 గృహాలను ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ సమక్షంలో అప్పగింత. టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమాలు భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం గృహ సముదాయాల్లో నిర్వహించబడతాయి. ప్రతి కేంద్రంలో పూజా కార్యక్రమాలు, సామూహిక గృహప్రవేశాలు, లబ్ధిదారులకు గృహాల తాళాలు అందజేయడం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్ధిదారులు తప్పనిసరిగా కార్యక్రమాల్లో పాల్గొని తమ గృహాలను స్వీకరించాలని కలెక్టర్ కోరారు. "సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఒక కలల సౌధం అన్నారు. ఆ కల నెరవేర్చే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అధికారులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, తాగునీరు, విద్యుత్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు..



# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వసంతాల పార్టీ ఆవిర్భావ దినోత్సవం




**నంద్యాల ప్రతినిధి. మార్చి 29 . (నంది పత్రిక ):**తెలుగువాడి ఎజెండా, పేదవాడి ఆత్మగౌరవ పతాకంగా ఎగిరిన జెండా తెలుగుదేశం జెండా, సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు.. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని దేశంలో నలుమూలల చాటి చెప్పిన అన్న లినందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికి 44 సంవత్సరములైన శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ ప్రజలందరికీ 44 వసంతాల పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు.లయన్ ఇమ్మడి వెంకటరామకృష్ణుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 44వ వసంతాల సందర్భంగా ఈ రోజు 16వ వార్డు ఎస్ బి ఐ కాలని లో తెలుగు దేశం జెండా ఎగురవేసి వార్డు నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జీ యం.వీరేంద్ర సింహా రెడ్డి, చెన్నకేశవ, బద్రి శెట్టి రవికుమార్, క్లస్టర్ ఇంచార్జి భాస్కర్, మిద్దె వెంకట సుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# 22ఎ జాబితా నుంచి జిరాయితీ భూముల తొలగింపుకు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహణ

## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 29,నంది పత్రిక .** జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అమలు చేస్తున్న "రెవెన్యూ క్లినిక్" కార్యక్రమంలో భాగంగా, నిషేధిత భూముల జాబితా 22–ఎ లో నమోదైన జిరాయితీ భూములను తొలగించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. రైతులు, భూ యజమానుల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలి దశలో పైలెట్ ప్రాజెక్టుగా తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలలో మార్చి 31 నుంచి ఏప్రిల్ 6 వరకు గ్రామ సభలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. అనంతరం భీమవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాలు, నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాలలో ఏప్రిల్ 7 నుంచి 13 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సంబంధిత మండల తహసిల్దార్లు, ఉప తహసిల్దార్ల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించబడతాయని తెలిపారు. 22–ఎ జాబితాలో ఉన్న జిరాయితీ భూములను తొలగించుకోవాలనుకునే రైతులు, భూ యజమానులు గ్రామ సభలకు హాజరై అవసరమైన పత్రాలతో అర్జీలు సమర్పించాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ తేదీలు, ప్రదేశాలు, సమయాల వివరాలను స్థానిక తహసిల్దార్లు ప్రత్యేక ప్రకటనల ద్వారా ముందుగా తెలియజేయాలని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చెందిన లాండ్స్ పర్యవేక్షణ అధికారి ఎం.భాను కుమార్, ఉప తహసిల్దార్ ఎ.శివకృష్ణ లను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూములపై ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

# పి4 ప్రథమ వార్షికోత్సవాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 29 నంది పత్రిక** పి4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.క్యాంపు కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా పి4 వార్షికోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో ముఖ్య మంత్రి తిరుపతిలో నిర్వహించనున్న పి4 వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అదే సమయంలో జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో భీమవరం త్యాగరాజ భవన్‌లో ప్రధాన కార్యక్రమాన్ని రేపు మార్చి 30వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఆయా శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా ప్రజాప్రతినిధులను సాదరంగా ఆహ్వానించి, కార్యక్రమ ఏర్పాట్లపై ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా పారిశ్రామికవేత్తలు, వైద్యులు, ఇతర ప్రముఖులను ఆహ్వానించాలని తెలిపారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాలను కార్యక్రమానికి ఆహ్వానించి, వారిని సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేయాలని సూచించారు. సమావేశ ప్రాంగణంలో ఎల్ఈడి స్క్రీన్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అల్పాహారం, త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పి4 వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ గూగుల్ మీట్‌లో డీఆర్వో బి.శివన్నారాయణ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపురంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు.



**నందికొట్కూరు మార్చి 29( నంది పత్రిక)** టిడిపి పార్టీ 44వ ఆవిర్భా వేడుకల్లో భాగంగా ఆదివారం పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో టిడిపి నాయకులు మద్దిలేటి గౌడ్, కుమ్మరి గోవిందు,షమిన్, డీలర్ అయ్యన్న ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సంతోషంగా ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆవిర్భావ వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ నీ స్థాపించడం జరిగిందని , అయన ఆశయాల అనుగుణంగా టిడిపి పాలన సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో పాలన కొనసాగుతుందని నాయకులు మద్దిలేటి గౌడ్, షమిన్ లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీ ఈటల



కొంపల్లి సర్కిల్ జయబెరీ పార్క్ పరిధిలోని న్యూ మార్క్ పృద్వి హోమ్స్ లో శ్రీ వినాయక విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరై పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి సరితారావు, కొంపల్లి డివిజన్ అధ్యక్షులు సతీష్ సాగర్, అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ

**- టెక్కలిలో ఘనంగా తెదేపా 44వ ఆవిర్భావ దినోత్సవం**
**- జెండా ఎగురవేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం,బ్యూరో చీఫ్ మార్చి 29:నంది పత్రిక** తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆవిర్భవించిన మహత్తర రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో జరిగిన 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు, కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ ఒక చరిత్ర సృష్టించిందని అన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. పేదల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన సంక్షేమ పాలనకు ఆయన నాంది పలికారని గుర్తుచేశారు.

**ఎన్టీఆర్ ఆశయాలు... చంద్రబాబు విజన్ ...లోకేష్ నాయకత్వం** ఎన్టీఆర్ చూపిన దారిలోనే నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని మంత్రి కొనియాడారు. సాంకేతికత, పారదర్శక పాలనతో ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. ప్రస్తుతం అదే స్ఫూర్తితో మంత్రి నారా లోకేష్ యువ నాయకుడిగా పార్టీని ముందుకు నడిపిస్తూ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారని అన్నారు. యువతను ఆకర్షిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని ప్రశంసించారు.

**కార్యకర్తలే పార్టీ బలం** 43 ఏళ్లుగా పార్టీ విజయగాథకు కార్యకర్తల త్యాగాలు, అచంచల నిబద్ధతే మూలం అని మంత్రి పేర్కొన్నారు. ఎన్ని సవాళ్లు వచ్చినా "జై తెలుగుదేశం" నినాదంతో ముందుకు సాగడం కార్యకర్తల ప్రత్యేకత అని అన్నారు. పార్టీ కోసం కష్టకాలాల్లోనూ అండగా నిలిచిన సీనియర్ కార్యకర్తలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

**టెక్కలిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నాం**
టెక్కలి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేందుకు సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిలో మౌలిక వసతులు, ఉపాధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

**జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి** స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో జిల్లాలో పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి అన్ని విధాల మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.612 కోట్ల భారీ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యమని చెప్పారు.



**నా జీవితం పార్టీకి అంకితం** తన కుటుంబం తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు, చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయకత్వానికి అంకితమై ఉందని మంత్రి స్పష్టం చేశారు. పదవులు ఉన్నా లేకపోయినా పార్టీ కోసం పనిచేయడం తమ సిద్ధాంతమని తెలిపారు. పార్టీ కార్యకర్తల త్యాగం, కష్టసాధన ఫలితమే నేడు అధికారంలోకి రావడం సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. వైకాపా పాలనలో ఎదురైన ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని పార్టీని కాపాడిన ప్రతి కార్యకర్త సేవలు అమూల్యమని కొనియాడారు.

## ఈనెల 30న మంత్రి గొట్టిపాటి రవికుమార్ భీమవరంలో పర్యటన

**భీమవరంబ్యూరో చీఫ్ మార్చి 29 నంది పత్రిక** జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ 30వ తేదీన భీమవరంలో రానున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది రేపు 30వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి లోని నివాసం నుండి బయలుదేరిన మధ్యాహ్నం 12.30 గంటలకు భీమవరం చేరుకుంటారు. భీమవరం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో స్వల్ప విరామం తీసుకుంటారు. తదుపరి మధ్యాహ్నం 2.00 గంటలకు భీమవరం పట్టణంలోని కొవ్వాడ ఎస్సీ కాలనీకి చేరుకొని, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ భిజిలీ యోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పథకం అమలు, లబ్ధిదారులకు అందించే ప్రయోజనాలపై వివరణ ఇస్తారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు త్యాగరాజ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ౹ా4 కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6.00 గంటలకు భీమవరంలోని కలెక్టరేట్‌లో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు భీమవరం నుండి తిరుగు ప్రయాణం ప్రారంభించి, రాత్రి 9.30 గంటలకు తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం

**దేశంలోనే అత్యంత బలమైన పార్టీ టిడిపి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**







**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి29, నంది పత్రిక** తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఆళ్లగడ్డలోని రామలింగారెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆవిష్కరించారు. అనంతరం కళ్యాణమండపంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఆమె పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే అత్యంత బలమైన కార్యకర్తలున్న పార్టీగా టీడీపీ నిలవడం గర్వ కారణమన్నారు. తాము ఈస్థాయిలో ఉన్నామంటే కార్యకర్తల బలమేనని, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. మా తల్లి భూమా శోభా నాగిరెడ్డి, మాతండ్రి భూమా నాగిరెడ్డి లు నాకు జన్మనిస్తే, కార్యకర్తలు నాకు పునర్జన్మ నిచ్చారన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా, ప్రజలకు, కార్యకర్తలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాననీ ఆమె తెలిపారు. అనంతరం ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను ఆమె శాలువ పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్ హుస్సేన్ భాష, చాగలమర్రి అన్సర్ భాష,, సల్ల నాగరాజు, నరసింహారెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పీపీరావు ప్రాజెక్టులో తగ్గుతున్న నీరు



దహెగాం మండలంలోని పాల్వాయి పురుషోత్తమరావు(పీపీరావు) ప్రాజెక్టులో నీరు మండుతున్న ఎండలకు క్రమంగా తగ్గుతూ వస్తోంది. దీంతో రైతులు పంట చేతికందేనా అని ఆందోళన చెందుతున్నారు. ప్రధాన కాలువ, డి-3 కాలువకు షెట్టర్లు లేక పోవడంతో నీరు వృథాగా పోయి ఎర్రవాగులో కలుస్తోంది. దీంతో సాగు చేసిన వరి పొలాలకు చివరి ఆయకట్టుకు నీరందడం ప్రశ్నార్థకంగా మారింది. దహెగాం మండలం కల్వాడ గ్రామ శివారులో 2000 జూన్ 6న అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. 2003 నవంబరులో పనులు పూర్తి చేసి నవంబరు నెలలో సాగునీటిని విడుదల చేశారు. ఎర్రవాగు, నల్లవాగులపై ప్రాజెక్టు పూర్తి చేశారు. పీపీరావు ప్రాజెక్టు ఎడమ కాలువ కింద దహెగాం మండలం లోని కల్వాడ, కుంచెవెల్లి, పీకలగుండం, చంద్రపల్లి, బామానగర్, ఒడ్డుగూడ, లగ్గాం, చౌక, చిన్నరాస్పెల్లి, అమర్‌గొండ, గెర్రె గ్రామాల్లోని 9 వేల ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించాల్సి ఉంది. కానీ ఏ నాడు లక్ష్యాన్ని చేరుకోలేదు. కుడి కాలువ కింద మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని మెట్టుపల్లి, చింతపూడి, లింగాల గ్రామాల ఆయకట్టుకు సాగునీరు అందించాల్సి ఉంది. ప్రధాన కాలువలతో పాటు డీ3 కాలువలకు శాశ్వత మరమ్మతులు చేపట్టక పోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి నీరు సరఫరాలో అంతరాయం కలుగుతుంది. ప్రధాన తూములకు డి3 కాలువ తూములకు షెటర్లు లేక పోవడంతో నీరు వృథాగా పోయి ఎర్రవాగులో కలుస్తోంది. కాగా లగ్గాం, చౌక కాలువ తూములు శిథిలావస్థకు చేరుకున్నాయి. చిన్నరాస్పెల్లి, అమర్‌గొండ, పంబాపూర్, గెర్రె గ్రామాలకు సాగునీరు పారుతున్న దాఖలాలు కనిపించడం లేదు. దహెగాం మండలంలో పాల్వాయి ప్రాజెక్టు కింద సుమారు నాలుగు వేల ఎకరాల వరి పంటలను సాగు చేశారు. జిల్లాలోనే దహెగాం మండలం యాసంగిలో సుమారు 8,500 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. విత్తన వరి, దొడ్డు, సన్నర కాల ధాన్యాన్ని రైతులు సాగు చేశారు. ప్రస్తుతం పంట పొట్టదశలో ఆశాజ నకంగా ఉందని రైతులు చెబుతున్నారు.

**రెండు ఎకరాల్లో వరి సాగు..**
**- దర్గం కేదారి, రైతు, పీకలగుండం**
రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేశాను. 90 రోజులలో చేతికి వచ్చే వరి పైరును సాగు చేశారు. గతేడాది యాసంగిలో సాగు నీరు అందక వరి పంట పూర్తిగా ఎండి పోయి నష్టం వచ్చింది. ఈ యాసంగిలోనైనా మంచి దిగుబడి వస్తుందని ఆశలు పెట్టుకున్నాం. ప్రాజెక్టులో నీరు తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

**శాశ్వత మరమ్మతులు చేపట్టాలి..**
**- దుర్గం బాపు, రైతు, చంద్రపల్లి** డి-3 ప్రధాన కాలువలకు అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి. తూములకు తలుపులు బిగించాలి. శిథిలావస్థకు చేరుకున్నాయి. కాలువలకు షెటల్లు లేక పోవడంతో నీరు వృథాగా పోయి ఎర్రవాగులో కలుస్తుం ది. మూడు ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. నీరు సక్రమంగా రావడం లేదు.

# ఇంధన సంక్షోభం...

## ప్రజలకు బంపర్ ఆఫర్ ఇచ్చిన ఆస్ట్రేలియాలోని రెండు రాష్ట్రాలు

ఇరాన్ యుద్ధం కారణంగా పెరిగిన ఇంధన ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ఆస్ట్రేలియాలోని రెండు రాష్ట్రాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. విక్టోరియా, టాస్మానియా రాష్ట్రాలు తమ ప్రజలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అందిస్తున్నట్టు ప్రకటించాయి. ఈ నిర్ణయంతో లక్షలాది మందికి ఊరట కలగనుంది.విక్టోరియా రాష్ట్రంలో మార్చి 31 నుంచి నెల రోజుల పాటు మెట్రోపాలిటన్, వి/లైన్ సర్వీసుల పరిధిలోని రైళ్లు, ట్రామ్‌లు, బస్సుల్లో ప్రయాణం పూర్తిగా ఉచితం. ఇంధన ఖర్చుల ఒత్తిడిని తగ్గించేందుకు ఈ తాత్కాలిక చర్య తీసుకున్నామని విక్టోరియా ముఖ్యమంత్రి జసింతా అల్లన్ తెలిపారు. "ఇది అన్ని సమస్యలను పరిష్కరించకపోయినా, ప్రజలకు తక్షణ సహాయం అందిస్తుంది" అని ఆమె వివరించారు. ఈ నిర్ణయంతో ప్రజలు నెలకు సుమారు 220 డాలర్ల వరకు ఆదా చేసుకుంటారని అంచనా. అదేవిధంగా, టాస్మానియా రాష్ట్రంలో మార్చి 30 నుంచి జూలై 1 వరకు మూడు నెలల పాటు బస్సులు, ఫెర్రీ సేవలను ఉచితంగా అందిస్తున్నట్టు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జెరెమీ రాక్‌లిఫ్ ప్రకటించారు. ఈ కాలంలో తమ రాష్ట్ర ప్రజలు ప్రజా రవాణాకు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధ పరిణామాలతో ఇంధన సరఫరాలో అంతరాయాలు ఏర్పడి ఆస్ట్రేలియాలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. అనేక ప్రాంతాల్లో ఇంధన కొరత ఏర్పడి వ్యవసాయం, మైనింగ్ రంగాలపై ప్రభావం పడింది. ఇది దేశంలో ద్రవ్యోల్బణం పెరగడానికి కూడా కారణమవుతోంది. ప్రస్తుత పరిస్థితులపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్పందిస్తూ, సమీప భవిష్యత్తులో ఇంధన సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని ప్రజలకు భరోసా ఇచ్చారు. అయితే, న్యూ సౌత్ వేల్స్ వంటి ఇతర రాష్ట్రాలు మాత్రం ఇలాంటి ఉచిత పథకాలను ప్రకటించేది లేదని స్పష్టం చేశాయి.



# వెలుగోడులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెలుగోడు పట్టణ స్థానిక పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పండుగ వాతావరణంలో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండాను మాజీ ఎంపీపీ ఎల్ల కృష్ణుడు ఆవిష్కరించారు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎంపిటిసి డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, 44 ఏళ్ల క్రితం నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. పేదల కోసం "కూడు, గుడ్డ, నీడ" అనే లక్ష్యంతో రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదేనని కొనియాడారు.మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పాలనను ప్రజలకు చేరువ చేసిన మహనీయుడిగా ఎన్టీఆర్‌ను అభివర్ణించారు. రాయలసీమ అభివృద్ధిపై ఆయన చూపిన ప్రత్యేక దృష్టిని గుర్తుచేస్తూ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా ఈ సాగునీరు, తాగునీరు అందించి నేలను సస్యశ్యామలం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిని స్వయం సమృద్ధి దిశగా నడిపించారని, ఇది మహిళా సాధికారతలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.నారా లోకేష్ చేసిన యువగళం యువత కార్యక్రమంలో చైతన్యం నింపిందని, రాబోయే రోజుల్లో అమరావతిని సింగపూర్‌కు సమానంగా అభివృద్ధి చేసి యువతకు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల నాగేశ్వర్ రెడ్డి, మండ్ల శంకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎంఏ కలాం, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, మైనార్టీ నాయకుడు హిదాయత్ అలీ ఖాన్, సంజీవరాయ ప్రసాద్, బలుసా రాము, తాళ్లూరి నాగరాజు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొంపల్లి సర్కిల్ ఇంటి పన్ను బకాయిలపై సమీక్షా సమావేశం

2025-26 ఆర్థిక సంవత్సరాంతం సమీపిస్తున్న నేపథ్యంలో,ఇంటి పన్నుల వసూళ్లపై మున్సిపల్ కార్యలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్.కృష్ణ రెడ్డి నిర్వహించగా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లను మరింత మెరుగుపరచడం, గరిష్ట స్థాయిలో వసూళ్లు సాధించేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. అలాగే, బకాయి పన్నులపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణ వసూళ్లు చేపట్టాలని, అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేసి, 2025-26 ఆర్థిక సంవత్సరంలో కనీస ఇంటి పన్నుల వసూళ్లు సాధించాలని పేర్కొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com